వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 04 ఆగస్టు 2023

## అరాచక పాలనకు చరమగీతం : పుట్టా



చాపాడు ఆగస్టు 3,ప్రభాతవార్త

రాబోయే ఎన్నికలలో వైకాపా అరాచక పాలనకు ప్రజలు చరమగీతం పాడబోతున్నారని మైదుకూరు టిడిపి ఇన్చార్జి పుట్టా సుధాకర్ యాదవ్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో టిడిపి నాయకులు అక్బర్ వలి ఆధ్వర్యంలో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారాన్ని అడ్డుపెట్టుకొని వివేకానంద రెడ్డి హత్య కేసులో కోర్టును, సిబిఐని తప్పు దోవ పట్టించడం ఎంతవరకు సమంజసం అనివిమర్శించారు. ప్రజలలో వ్యతిరేకతవచ్చిందని నిదర్శనం ఎమ్మెల్సీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గెలుపే కారణమన్నారు. తన కుటుంబ సభ్యులపై చేసిన తప్పుడు ఆరోపణలకు సం బంధించి ఎమ్మెల్యే పై ప్రొద్దుటూరు కోర్టులో పరువు నష్టం దావా వేయ నున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల టిడిపి ఇన్చార్జ్ అన్నవరం సుధాకర్ రెడ్డి. రవిశంకర్ రెడ్డి, నాగులపల్లి ప్రభాకర్ రెడ్డి, మంగపట్నం పెద్ద సుబ్బ రాయుడు, బాసుమియా, మస్తానయ్య పలు గ్రామాల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## పులపత్తూరులో ఇళ్ల నిర్మాణం మరింత వేగవంతం చేయాలి

### జాయింట్ కలెక్టర్ పర్మాన్ అహ్మద్‌ఖాన్



రాజంపేట అర్బన్, ఆగస్టు 3 ప్రభాతవార్త

వరదలతో సర్వస్వం కోల్పోయిన పులపత్తూరులో బాధితులకు మంజూరు చేసిన పక్కా ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలని జేసి పర్మాన్ అహ్మద్‌ఖాన్ ఆదేశించారు. గురువారం పులపత్తూరు గ్రామంలో ఆయన పర్యటించారు. ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణంలో ఇబ్బందులు ఏమిటని అధికారులను ప్రశ్నించారు. లబ్దిదారులతో చర్చించారు. నాణ్యతతో ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి వీలైనంత త్వరగా బాధితులకు అందజేయాలని గృహనిర్మాణశాఖ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా బాధితులు రెండేళ్లు కావస్తున్నా తమకు ఇళ్లు నిర్మించలేదని జెసి ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి ముందువైపు కొంతమేరకు సన్‌సైడ్ నిర్మాణాన్ని పెంచి ఇళ్లు నిర్మించాలని కాంట్రాక్టర్‌ను కోరినా నిబంధనల ప్రకారమే నిర్మించి ఇస్తామని చెబుతున్నారని జెసి దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయంలో అధనంగా ఖర్చు అయితే ఆ మొత్తాన్ని తామే భరిస్తామని కూడా కొందరు బాధితులు జెసి దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయాన్ని కలెక్టర్‌తో చర్చించాల్సి ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ జి.రామక్రిష్ణారెడ్డి, గృహనిర్మాణశాఖ ఇఇ కుప్పు స్వామి, డిఇ మురళి, తహాశిల్దారు సుబ్రమణ్యంరెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమ ద్రోహి చంద్రబాబు

## కుప్పంను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటున్న సీఎం జగన్

### - రాయలసీమ ప్రాజెక్టులన్నీ వైఎస్ఆర్ మానసపుత్రికలే

పులివెందుల, ఆగస్టు 3, ప్రభాతవార్త :

అనుభవం.. పెద్దరికం నేర్పుతుంది కానీ, చంద్రబాబుకు మతి భ్రమించేలా చేస్తోందని, ఏదైనా చేసిన పనులు సరిగా లేకపోతే విమర్శలు చేస్తే స్వాగతిస్తామని కానీ మాట్లాడిన ప్రతి మాట పచ్చి అపద్దం మాట్లాడితే పులివెందుల ప్రజలు సహించరని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. పులివెందులలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బుధవారం తెదేపా అధినేత చంద్రబాబునాయుడు సాగునీటి ప్రాజెక్టుల సందర్శన కోసం వచ్చి పులివెందులలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన ప్రతి మాట పచ్చి అపద్దం అన్నారు. సాగునీటి ప్రాజెక్టులన్నీ తానే ప్రారంభించినట్లు చెప్పుకోవడం దారుణం అన్నారు. తొమ్మిదేళ్లపాటు అధికారంలో ఉండి ఒక్క ప్రాజెక్టు కట్టలేదు అని, వ్యవసాయమే దండగ అని చెప్పిన మనిషి నేడు తాను చేసినట్లు చెప్పుకోవడం కుటిల నీతి తెలుస్తోందన్నారు. 11వేల క్యూసెక్కుల సామర్థ్యం ఉన్న పోతిరెడ్డిపాడును 44వేల క్యూసెక్కుల సామర్థ్యానికి పెంచి తద్వారా రాయలసీమలో కలిపి ఆరు జిల్లాలకు సాగునీరు అందించిన ఘనత దివంగత నేత వైఎస్ఆర్‌దే అన్నారు. కానీ చంద్రబాబు తన ఘనతగా చెప్పుకోవడం తగదన్నారు. 2019కి ముందు గండికోటలో 3టీఎంసీలు నిల్వ చాలు అని అప్పుడు సీఎంగా ఉన్న చంద్రబాబునాయుడు జీవో జారీ చేశారని, 2019లో అధికారంలోకి వచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి గండికోట ప్రాజెక్టుకు సంబంధించి రూ.950కోట్లు భూ పరిహారాన్ని చెల్లించి 27టీఎంసీలు నీరు నిల్వ ఉండేలా చేశారన్నారు. కానీ నేడు తానే గండికోటకు నీళ్లు ఇచ్చాను అని చెప్పుకోవడం ఎంతవరకు సమంజసం అన్నారు. చిత్రావతి రిజర్వాయరు నందు చంద్రబాబు 14ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలో 3టీఎంసీల నీరు కూడా నిల్వ చేయలేదన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయిన వెంటనే చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయరు సమీపంలో ఉన్న నాలుగు ముంపు గ్రామాలకు రూ.270 కోట్లు పరిహారం చెల్లించి వారిని అక్కడ నుండి ఖాళీ చేయించి పది టీఎంసీలు నీరు నిల్వ చేశారన్నారు. ఇరిగేషన్ అధికారికి కూడా తట్టని ఆలోచన దివంగత నేత వైఎస్ఆర్‌కు కలిగి ఆరు టీఎంసీల నిల్వ సామర్థ్యంతో రూ.690కోట్ల నిధులు మంజూరు చేసి 90శాతం పనులు పూర్తి చేశారని, మిగిలిన రూ.40కోట్లు విలువ చేసే 10% పూర్తి చేసి నేనే పూర్తి చేసినట్లు చెప్పుకోవడం సమంజసం కాదన్నారు. అలాగే డ్రిప్ ఇరిగేషన్‌కు సంబంధించి మాట్లాడే ప్రతి మాట ఒక అపద్ద బూటకమని, తాను ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 2016 నుండి 2019 వరకు రెండున్నర సంవత్సరాలకు సంబంధించి రూ.1000కోట్లు డ్రిప్ కంపెనీలకు నిధులు మంజూరు చేయకపోవడం వలన స్కీం నిర్వీర్యం అయిందన్నారు. అయితే ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే కోవిడ్ విపత్తు కష్టాలను అధిగమించి పెండింగ్‌లో ఉన్న రూ.1000కోట్లు చెల్లించడంతో పాటు డ్రిప్ పరికరాలను కూడా పంపిణీ చేశాన్నారు. త్వరలోనే రూ.12వేల కోట్ల విలువైన డ్రిప్ పరికరాలు పంపిణీకి సిద్దంగా ప్రణాళికలు ఉన్నాయని తెలిపారు. పంటల బీమా విషయానికి వస్తే చంద్రబాబు హయాంలో కంటే రెట్టింపు సొమ్మును ఈ నాలుగేళ్లలోనే సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చెల్లించారని తెలిపారు. 2012 శనగ పంటల బీమా చంద్రబాబునాయుడు పెండింగ్‌లో ఉంచగా వైకాపా అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ సమస్యను పరిష్కరించామని తెలిపారు. కడప ఎయిర్‌పోర్టుకు సంబంధించి రూ.5కోట్లు ఖర్చు చేసి రన్‌వే నిర్మించి అలాగే డిల్లీలో ఫారెస్టు అధికారులతో చర్చించి వారిని ఒప్పించి నైట్ ల్యాండింగ్ పనులను పూర్తి చేసి పెద్ద పెద్ద విమానాలు వచ్చేలా జగన్‌మోహన్‌రెడ్డి చర్యలు తీసుకుంటే కానీ నేడు తన వల్లే విమానాలు కడప జిల్లాకు వచ్చాయని తెలపడం హాస్యాస్పదం అన్నారు. పులివెందులలో మెడికల్ కళాశాల, హార్టికల్చర్, అగ్రికల్చర్ కళాశాలలు ప్రారంభం కానున్నాయని, అందులో సిబ్బంది రావాలన్నా, కనీస మౌలిక వసతులు పట్టణంలో ఉంటే వస్తారని, అందుకే పులివెందులలో సుందరీకరణ పనులు చేస్తున్నట్లు వివరించారు. తెదేపా హయాంలో ఆరోగ్యశ్రీ, ఫీజు రీఎంబర్స్‌మెంట్ పథకాలను నిర్వీర్యం చేశారన్నారు. కరోనా కష్టకాలంలో కూడా పులివెందుల ప్రాంతం నుండి అరటి, చీనీ, తదితర పంటలను వాహనాల ద్వారా ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేసి రైతులకు మేలు కలిగేలా చేసింది వైకాపా ప్రభుత్వమే అన్నారు. పులివెందులలో కొదమ సింహాన్ని, సింహాన్ని అని చంద్రబాబు చెప్పుకోవడం చూస్తే కమేడియన్ గుర్తు కొస్తున్నాడని ప్రజలు అనుకుంటున్నారన్నారు. రాయలసీమ ద్రోహి, ఆంధ్ర ప్రజలను తన అపద్దాల మాటలతో మోసం చేసిన చంద్రబాబునాయుడు ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన అన్నారు. ఇక మీదట అయినా పెద్దరికం నిలబెట్టుకోవాలని, కుటిల రాజకీయ విధానాన్ని పాటించడం మాని ప్రజల మన్ననలు పొందేందుకు ప్రయత్నం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, సివిల్ సప్లైస్ డైరెక్టరు హాల్ గంగాధర్‌రెడ్డి, మార్కెట్ కమిటి ఛైర్మన్ చిన్నప్ప, కోడిరమణ, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

# జీతం మూరెడు... చాకిరీ బారెడు..!

## ప్రైవేటు ఉపాధ్యాయుల శ్రమ దోపిడీ..!! - అరకొర వేతనాల చెల్లింపు

రాయచోటి, ఆగస్టు 3 ప్రభాతవార్త :

ఒకప్పుడు బతకలేక బడిపంతులు అనేవారు ఇప్పుడా నానుడి ప్రైవేట్ స్కూల్లోని ఉపాధ్యాయులకు సరిగా అతికినట్లు సరిపోతుంది. రోజు అంతా పనిచేసిన పట్టుమని పదివేల రూపాయలు జీతం కూడా కొన్ని యాజమాన్యాలు చేతికి ఇవ్వడం లేదు. విద్యార్థుల నుంచి భారీగా ఫీజులు వసూలు చేస్తూ బీరవాలు నింపుకుంటున్నారు పాఠశాల యాజమాన్యాలు. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు కన్నీళ్ళే మిగులుస్తున్నాయి. పాఠశాలల్లో ప్రవేశాల పెంపునకు వీరినే ఉపయోగించుకుంటున్నాయి. విద్యా సంవత్సరం ప్రారంభంలో ప్రతి టీచర్ కు లక్ష్యాన్ని నిర్దేశిస్తున్నాయి అలా చేరుకొని వారిని తర్వాత సంవత్సరంలో నిర్దాక్షిణ్యంగా తొలగిస్తున్నాయి ప్రైవేట్ స్కూళ్లలో అర కొర వేతనాలు, శ్రమ దోపిడీ సాగుతున్న విద్యాశాఖ మౌనం పాటిస్తుంది. అన్నమయ్య జిల్లాలో ప్రవేట్ అన్ఎడెడ్ పాఠశాలల్లో దాదాపు 15,000 మంది ప్రైవేట్ ఉపాధ్యాయులు పనిచేస్తున్నట్లు తెలుస్తోంది ఇందులో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు చెల్లించే జీతాలు ప్రైవేట్ యాజమాన్యాల దయాదక్షిణ్యంపై ఆధారపడి ఉంది అర్హత సీనియార్టీ ప్రాతిపదికన జీతాలు చెల్లిస్తున్నాయి అన్నమయ్య జిల్లాలో పలు కార్పొరేట్ యాజమాన్యాలు తమ స్కూళ్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు పదివేల నుంచి 15 వేల వరకు చెల్లిస్తున్నట్లు తెలుస్తుంది అనుభవం ఉంటే మరో మూడు వేల వరకు ఇస్తున్నారు. విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్న స్కూళ్లే గరిష్టంగా 20000 చెల్లిస్తుండడంతో తామేం తక్కువ తినట్లేదన్నట్లు బాగా నడుస్తున్న ప్రైవేట్ స్కూలు సైతం 15 వేలకు మించి చెల్లించడం లేదు గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల పరిస్థితి మరి దారుణంగా ఉంది ఉపాధ్యాయులకు కనీసం 5000 కూడా ఇవ్వడం లేదు లక్కిరెడ్డిపల్లె రామాపురం గాలివీడు సుండుపల్లె చిన్నమండెం సంబేపల్లి కలకడ మదనపల్లె పీలేరు రాజంపేట ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల వేతనం కనీసం 10,000 కూడా దాటడం లేదు గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు చేరికలు తక్కువగా ఉండడం వారి నుంచి వసూలు చేసే ఫీజులు తక్కువగా ఉండడంతో వేతనాలు పెద్దగా చెల్లించలేకపోతున్నామని యాజమాన్యాలు చెప్పిన అర్థం ఉంది ఎల్ కె జి నుంచి 15 వేలకు తక్కువ కాకుండా వసూలు చేస్తున్న కార్పొరేట్ ప్రైవేట్ స్కూళ్ళు ఎందుకు కనీస వేతనం చెల్లించడం లేదని ప్రశ్నలు తలెత్తుతున్నాయి

**పిల్లలను చేర్పిస్తేనే ఉద్యోగం**

ఉపాధ్యాయులకు ప్రైవేటు యాజమాన్యాలు రకరకాల పనులు అప్పగిస్తున్నాయి వేసవి సెలవుల్లో కొన్ని స్కూళ్లు డోర్ టు డోర్ క్యాంపెయిన్ నిర్వహించాయి ప్రతి ఇంటికి వెళ్లి చదువుతున్న పిల్లలు వివరాలను సేకరించే పనిని చూడాలని పురమాయించాయి కొన్ని స్కూళ్ల టీచర్లతోనే పుస్తకాలు అమ్మకాలు చేపడుతున్నాయి కొన్ని స్కూళ్లలో టీచర్లకు కనీసం 10 అడ్మిషన్లు పిల్లల పేరెంట్స్ కు సంబంధించి 20 చిరునామాలు తీసుకురావాలంటూ లక్ష్యంగా నిర్దేశించాయి



మీకు తెలిసిన పిల్లలు ఉంటే కొంచెం చెప్పరు అంటూ పలు స్కూల్ టీచర్లు అర్థించడం వారి దయనీస్థితికి అద్దం పడుతుంది కార్పొరేట్ స్కూళ్లు మరీ దారుణంగా వ్యవహరిస్తున్నాయి ఒక సంవత్సరంలో వారు నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోకుంటే ఆ తర్వాత సంవత్సరంలో వారిని ఇంటికి సాగనంపుతున్నారు

**ఉద్యోగం దిన దిన గండమే..**

ప్రైవేట్ స్కూల్లో ఉద్యోగం దినదిన గండం నూరేళ్లు ఆయుష్ చందంగా ఉంటుంది టీచర్ కు కోపం వచ్చిన యాజమాన్యానికి ఆగ్రహం వచ్చిన పోయేది ఉపాధ్యాయుడి ఉద్యోగమే ఉపాధ్యాయుల్లో బతుకుదెరువు కోసం పనిచేస్తున్న వారే అత్యధిక మంది ఉన్నారు భర్త తెచ్చిన జీతం చాలక ఇతర అవసరాలు గట్టెక్కుతాయని ఉద్దేశ్యంతో ఎక్కువమంది మహిళలు పనిచేస్తున్నారు స్కూల్లో ఏ పేరెంట్ ఫిర్యాదు చేసిన ఆరోజు ఆ టీచర్‌కు చివాట్లు తప్పవు స్కూలుకు ఆలస్యంగా వచ్చినందుకు ఒకరోజు జీతం కట్ చేస్తున్నారు యాజమాన్యం అప్పగించిన పనిని తూచా తప్పకుండా చేసిన వారు మాత్రమే ఆ స్కూల్లో ఉపాధ్యాయులుగా కొనసాగే పరిస్థితి దాదాపు అన్ని స్కూళ్లలోనూ ఉంది ప్రైవేట్ పాఠశాలల్లో కూలీలు పెట్టకుండా జూనియర్ టీచర్లతో వేలల్లో వచ్చిన పుస్తకాలను దింపించి మోయిస్తున్నారంటే ఎంతటి దయనీ పరిస్థితితో అర్థం చేసుకోవచ్చు

**కొరవడిన అధికారుల పర్యవేక్షణ..**

ఉపాధ్యాయులను ప్రైవేటు యాజమాన్యాలు శ్రమ దోపిడీ చేస్తున్న అధికారులు కనీసం అటువైపు కన్నెత్తి చూడడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి ఉపాధ్యాయుల నుంచి ఫిర్యాదులు వస్తే చర్యలు తీసుకుంటామంటూ యధాలాపంగా అధికారులు చెబుతున్నారు పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసి ఏమి జరుగుతుందో చూసే నాధుడు కరువయ్యాడు దీంతో ప్రైవేట్ యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు చేపడితే ప్రైవేట్ ఉపాధ్యాయులకు అండగా నిలిచిన వారవుతారు

## పట్టపగలు మదనపల్లెలో మహిళా అధ్యాపకురాలు దారుణహత్య

### ద్విచక్రవాహనంలో వచ్చి హతమార్చిన దుండగులు

### వాహనం, కత్తిని సంఘటనా స్థలంలో పడేసి పరారైన నిందుతులు

### దర్యాప్తు చేస్తున్న పోలీసులు


IVలో

సంఘటాన స్థలంలో విగతజీవిగా పడివున్న రుక్సానా, రుక్సానా (ఫైల్‌ఫోటో)

## అర్హులందరికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

### శాసన సభ్యులు చింతల రామచంద్రారెడ్డి



పీలేరు, ఆగస్టు 3 ప్రభాతవార్తః

రాష్ట్రాభివద్ధి ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు కషిచేస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆదరించడం మనందరి బాధ్యత అని శాసన సభ్యులు చింతల రామచంద్రారెడ్డి అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం పీలేరు మండలంలోని బోడుమల్లువారిపల్లె పంచాయతీ పరిధిలోని మొరవపల్లె, మొరవ వడ్డిపల్లె, ఎల్లంపల్లె, ఏటిగడ్డ హరిజనవాడ, తదితర ప్రాంతాలలో ఎమ్మెల్యే పర్యటించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజలందరికి, అర్హులందరికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వాన్ని నడిపిస్తూ రాష్ట్రాన్ని అభివద్ధి చేస్తున్నారన్నారు. ఓవైపు రాష్ట్ర అభివద్ధి కోసం పాటుపడుతూ మరో వైపు ప్రజల కనీస అవసరాలను గుర్తించి ఎప్పటికప్పుడు తీరుస్తున్నారన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను, నవరత్నాలు ద్వారా సుమారు వందశాతం మేరకు పూర్తిచేశారని అంతేకాకుండా ప్రజలు మేలు కోరి తాను ఇవ్వని హామీలను కూడా నెరవేరుస్తున్న ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రజలు ద్వారా గుర్తించిన స్థానిక సమస్యలను పరిష్కరించాలని మండల స్థాయి అధికారులను ఆదేశించారు. ఈసందర్భంగా స్థానిక దుర్గా గ్యాస్ అధినేత అమరేంద్రనాయక్, సిబ్బంది ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో పీలేరు మాజీ ఎమ్మెల్యే జీవి.శ్రీనాధరెడ్డి, జడ్పీటీసీ ఏటి. రత్నశేఖర్‌రెడ్డి, సర్పంచి హబీబ్‌బాషా, వైసీపీ నాయకులు జీవి.రాకేష్‌రెడ్డి, జ్ఞానశేఖర్ బోడుమల్లువారిపల్లె పంచాయతీ సర్పంచి భర్త అమర్నాథ్‌రెడ్డి, ఉమాకాంత్‌రెడ్డి, తదితర నాయకులతో పాటు ఎంపీడీఓ మురళీ మోహన్‌రెడ్డి, తహశీల్దారు దనుంజయులు, పలుశాఖల అధికారులు తదితర వైకాప నాయకులు పాల్గొన్నారు.

# సువర్ణ పాలన అందించడమే వైఎస్ జగన్ ధ్యేయం

## ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి



రాయచోటి, ఆగస్టు 3 ప్రభాతవార్త :

రాజకీయాల్లో హుందాతనం క్రమశిక్షణ ముఖ్యమని వైఎస్ఆర్సిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం స్టేట్ గెస్ట్ హౌస్‌లో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడులో హుందాతనం, సంస్కారం, నీతి నిజాయితీ లేవని తెలిపారు. నిన్న పులివెందులలో జరిగిన సభలో చంద్రబాబు నాయుడు ప్రజలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడడం సంస్కారం అనిపించుకోదని హితవు పలికారు. చంద్రబాబు నాయుడు హయాంలో ఎన్ని ప్రాజెక్టులు నిర్మించారో ప్రజలకు చెప్పాలని సవాల్ చేశారు. దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి కాకముందు ప్రజలు నక్సలైట్లతో చాలా ఇబ్బందులు పడే వారిని గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు పూరి గుడిసెల్లో నివసించే వారిని తర్వాత వైయస్సార్ ముఖ్యమంత్రి అయిన తర్వాత వీటి అన్నిటిని రూపుమాపారని ఆయన గుర్తు చేశారు. జల యజ్ఞం పేరుతో ప్రాజెక్టుల రూపకల్పన చేసిన ఘనత దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డికే దక్కుతుందని ఆయన తెలిపారు. హంద్రీనీవా ప్రాజెక్టు వద్దని జీవో తెచ్చింది నువ్వు కాదా అని ఆయన ప్రశ్నించారు. నాలుగేళ్ల వైఎస్ జగన్ పాలనలో సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ ప్రాజెక్టులను పూర్తి చేస్తుంటే అడ్డగోలుగా మాట్లాడడం మంచిది కాదన్నారు. 27 టీఎంసీల సామర్థ్యంతో గండికోట ప్రాజెక్టుని నిర్మించింది వైఎస్ జగన్మోహన్ రెడ్డి కాదా అని ఆయన ప్రశ్నించారు. సైకో మాదిరిగా మాట్లాడుతూ ఊగిపోతూ అరిస్తే బెదిరే వాళ్ళము కామని వచ్చే ఎన్నికల్లో పులివెందులలో వైయస్ జగన్మోహన్ రెడ్డి 80 వేల మెజార్టీతో గెలుపొందుతారని ఆయన వాఖ్యానించారు. చంద్రబాబు నీ సొంత నియోజకవర్గం చంద్రగిరి, లేదా కుప్పం నియోజకవర్గంలో 20వేల మెజార్టీతో గెలిచి చూపించు అప్పుడు మాట్లాడతామని శ్రీకాంత్ రెడ్డి తేల్చి చెప్పారు. చంద్రబాబు నాయుడు హయాంలో నీరు చెట్టు, పనికి ఆహార పథకం కింద దోచుకున్నది మీరు కాదా అని ప్రశ్నించారు. అదేవిధంగా వివేక హత్య కేసులో దస్తగిరికి బెయిల్ ఇప్పించి వెంటపెట్టుకొని తిరుగుతూ డ్రామాలు ఆడుతున్నది నువ్వు కాదా అని ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డిని వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తూ దుర్భాషలాడితే ఊరుకుండే ప్రసక్తే లేదని ఆయన సూచించారు. కుప్పం నియోజకవర్గంలో 70 వేల దొంగ ఓట్లు సృష్టించుకుని గెలుస్తూ వచ్చిన వ్యక్తివి మాట్లాడడం సిగ్గు లేదా అని ప్రశ్నించారు. చంద్రబాబుకు అభివృద్ధి అంటే ఏమిటో తెలియదు అభివృద్ధి చేసినట్లు గొప్పలు చెప్పుకుంటావు. కానీ జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి ఏమిటో చేసి చూపిస్తాడని సూచించారు. 2600 కోట్లతో తెలుగు గంగా ప్రాజెక్టును రూపకల్పన చేసింది వైయస్ రాజశేఖర్ రెడ్డి కాదా ప్రశ్నించారు. ప్రాజెక్టుల రూపకల్పన, అభివృద్ధిపై చంద్రబాబుగాని నీ కుమారుడు లోకేష్ బాబు గాని చర్చకు సిద్ధమా అని ఆయన సవాల్ విసిరారు. ప్రజలకు సువర్ణ పాలన అందించే దిశగా వైయస్ జగన్మోహన్ రెడ్డి అడుగులు వేస్తున్నారని ఆయన తెలిపారు.

## బీసీలకు ప్రత్యేక చట్టం శాశ్వత కుల ధృవీకరణ పత్రాలు

### బీసీ కార్పోరేషన్‌లకు దామాషా ప్రకారం నిధులు

### తెదేపాతోనే బీసీలకు అదిక ప్రాధాన్యత

### ఇంటింటికి నల్లారి కార్యక్రమంలో కిశోర్‌కుమార్‌రెడ్డి



పీలేరు, ఆగస్టు 3 ప్రభాతవార్తః

గుర్రంకొండ బీసీలకు రక్షణ కొరకు ప్రత్యేక చట్టాన్ని తీసుకొస్తూ వారికి శాశ్వత కుల దవీకరణ పత్రాలు అందించడమే తెదేపా కర్తవ్యమని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి అన్నారు. గుర్రం కొండ పట్టణంలోని ఇంటింటికి నల్లారి కార్యక్రమంలో నబీకాలనీ, కొత్తపేట వీధి, పోలేరమ్మ గుడివీధి, ఎస్ఎల్‌టీ వీధి పలువీధుల్లో తెదేపా 2024లో గెలుపే లక్ష్యంగా ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలో ప్రకటించిన సంక్షేమ ప్రజలకు వివరించారు. బీసీల అభివృద్ధి కొరకు ప్రత్యేక కార్పోరేషన్‌లు ఏర్పాటుచేసి దామాషా ప్రకారం నిధులు ఏర్పాటుచేసే బాధ్యత తెదేపా తీసుకుంటుందని తిరుపతి కేంద్రంగా రజక భవన నిర్మాణానికి కషిచేస్తూ రజకులకు అవసరమైన చోట్ల బోర్లు వేయించి దోభీఘాట్లు ఏర్పాటుచేసి ఆదరణ పథకం ద్వారా వాషింగ్‌మెషన్‌లు ఇవ్వడమే కాకుండా 500 యూనిట్లు ఉచితంగా అందించే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. రాష్ట్రంలో బీసీలు తెదేపా వైపు ఉన్నారని బీసీల జోరుతో వైసీపీ బేజారు అవడం ఖాయమన్నారు. ఈకార్యక్రమంలో మండలాధ్యక్షులు జగదీష్‌కుమార్, రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షులు దద్దాల హరిప్రసాద్‌నాయుడు, మాజీ సర్పంచి నౌషాద్, బాల, మల్లేష్‌నాయుడు, మహేంద్రరెడ్డి, ప్రకాష్, యల్లప్ప, ఆనంద్, మూర్తి, ప్రసాద్‌నాయుడు, తన్వీర్‌అహ్మద్,భాస్కర, మహల్ మున్వర్, తెదేపా నాయకులు, కార్యకర్తలు నల్లారి అభిమానులు పాల్గొన్నారు.

**ట్రాక్టర్ బోల్తా.. యువకుడు దుర్మరణం**

వార్త IV వ పేజీలో

# జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతం

## ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ భాష



కడప కార్పొరేషన్, ఆగస్టు 3 ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం అందరి సమన్వయంతో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ భాష అన్నారు. గురువారం ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ భాష తన నివాసం నందు జగనన్న సురక్ష కార్యక్రమం పై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మైనార్టీ ఎస్ బి అంజాద్ భాష మాట్లాడుతూ జూలై 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో 15 వేల 4 గ్రామ సచివాలయాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. నాలుగేళ్ల కాలంలో అన్ని సంక్షేమ కార్యక్రమాలు పెండింగ్ లేకుండా ప్రతి గడపకు చేర్చడం జరిగిందన్నారు. ఎక్కడ కూడా దళారీ వ్యవస్థ లేకుండా, అవినీతికి ఆస్కారం లేకుండా, పారదర్శకంగా ఏదైతే సంక్షేమ పథకాలకు అర్హత ప్రామాణికంగా తీసుకొని సంక్షేమ పథకాలను అన్ని స్థాయిల్లో 99 శాతం అందించి లబ్ది చేకూర్చడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో ఒక సర్టిఫికెట్ తీసుకోవాలంటే కార్యాలయాల చుట్టూ అనేక మార్లు, అనేక రోజులు తిరగాల్సి వచ్చేదన్నారు. ఈ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ఒక గ్రామ సభను ఏర్పాటు చేసి ఆ గ్రామసభలోనే ఆ రోజే వారికి సర్టిఫికెట్లను ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ఉచితంగా ప్రజలందరికీ కూడా అందించడం జరిగిందన్నారు. కడప నియోజకవర్గ పరిధిలో 90 వేల మందికి గాను 83 వేల 706 గృహాలను సర్వే నిర్వహించడం జరిగిందన్నారు. 101 గ్రామసభలు కడప నగరంలో నిర్వహించడం జరిగిందని గ్రామ సభలలో 71 వేల 657 సర్టిఫికెట్లు ప్రజలకు అందించడం జరిగిందన్నారు. 97% మంది అభ్యర్థనలు జగనన్న సురక్ష కార్యక్రమంలో అందించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో 30 డివిజన్ కార్పొరేటర్ షేక్ మొహమ్మద్ షఫీ, నాయకులు సుబాన్ బాషా, అహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మేలు కోరేదే జగనన్న ప్రభుత్వం

## ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



ప్రొద్దుటూరు, ఆగస్టు 3 ప్రభాతవార్త :

రాష్ట్రంలోని గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పోషక విలువలు గల ఆహారం అందిస్తూ పుట్టే బిడ్డ ఆరోగ్యంగా పుట్టేందుకు వైయస్సార్ సంపూర్ణ పోషణ ద్వారా పౌష్టిక ఆహారం నేరుగా ఇంటికే అందించడమే జగనన్న ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయ సమావేశ భవనంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గర్భిణీ స్త్రీలకు బాలింతలకు టేక్ హోమ్ రేషన్ కిట్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో గర్భిణీ స్త్రీలకు బాలింతలకు అంగన్వాడీ కేంద్రాలలో బలవర్ధకమైన ఆహారం అందించే వారన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అంగన్వాడీ కేంద్రాలను సందర్శించిన తనకు గర్భిణీ స్త్రీలు బాలింతలు అంగన్వాడి కేంద్రాలకు వచ్చి భోజనం చేసి వెళ్లాలంటే సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిసింది. వీరి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లామని అందుకు అనుగుణంగా వారు కోరిన మేరకే పోషక విలువలు గల బియ్యము బలవర్ధకమైన ఆహార దినుసులు ఇంటికే పంపిణీ చేసే మార్గం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టడం అభినందనీయమన్నారు. దీనితోపాటు యధావిధిగా వైఎస్సార్ సంపూర్ణ పోషణ ఐరన్ పోలిక్ యాసిడ్ పెంపొందించే ఆహార దినుసులను అందించి పుట్టే బిడ్డపై కూడా జగన్ ఆలోచన సంతోషకరమన్నారు. అలాగే గర్భిణీ స్త్రీలు భర్త సౌకర్యంతో సంతోషంగా ఉండటానికి ప్రయత్నం చేయాలని ఆయన తెలిపారు ఐసిడిఎస్ పిడి శ్రీలక్ష్మి మాట్లాడుతూ ప్రొద్దుటూరు నియోజకవర్గంలో 367 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయని వాటి ద్వారా ప్రభుత్వం గర్భిణీ స్త్రీలకు బాలింతలకు ఆరోగ్యంగా ఉంటూ పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా పుట్టాలన్న లక్ష్యంతో పోషక విలువలు గల ఆహార దినుసులను అందిస్తున్నారని తెలిపారు. ఆహారాన్ని గర్భిణీ స్త్రీలే కచ్చితంగా తీసుకోవాలని ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి నెల పోషక విలువలు గల మూడు కిలోల బియ్యం ఒక కిలో కంది బేడలు అర లీటర్ ఆయిల్ ప్యాకెట్ తదితర వస్తువులతో పాటు వైఎస్సార్ పోషణ ద్వారా అందించే బలవర్ధకమైన ఆహారం తీసుకుని పండంటి బిడ్డను సమాజానికి అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ పోలీసు కంప్లైంట్ అథారిటీ సభ్యులు కాకర్ల నాగశేషారెడ్డి రాష్ట్ర పద్మశాలియ కార్పొరేషన్ చైర్మన్ జింకా విజయలక్ష్మి, మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, మండలాధ్యక్షులు సానబోయిన శేఖర్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ పివి రమణయ్య, అర్బన్ సిడిపిఓ హైమావతి రూరల్ సిడిపిఓ నీలావతి వైసిపి మహిళా అధ్యక్షురాలు కోనేటి సునంద అధ్యక్షులు కామిశెట్టి బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క అవకాశం ఇవ్వండి

### రాయచోటి రూపురేఖలు మారుస్తా

### మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి

IVలో

## టీటీడీ బోర్డు మెంబరుగా అవకాశం కల్పించండి

### ఆర్య వైశ్యులతో కలిసి కామిశెట్టి బాబు ఎమ్మెల్యేలకు విజ్ఞప్తి



ప్రొద్దుటూరు ఆగస్టు 3,ప్రభాతవార్త

శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన పాలకమండలి సభ్యులుగా తనకు అవకాశం కల్పించాలని ఆర్యవైశ్యులతో కలిసి వైసిపి పట్టణ అధ్యక్షులు రామి శెట్టి బాబు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. గురువారం సాయంత్రం ఆర్యవైశ్యులంతా ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి నివాసానికి చేరుకుని తమ ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన కామిశెట్టి సుబ్రహ్మణ్యం (బాబు)కు టీటీడీ పాలకమండలి సభ్యులుగా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఎమ్మెల్యే రాచమల్లుకు ఆర్యవైశ్యులంతా కలిసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ప్రముఖ ఆర్యవైశ్యులు జొన్నలగడ్డ రామచంద్ర ప్రకాశరావు, సివి సురేష్, సివి సురేంద్రబాబు, కాకుమాని సుబ్బారావు, ముల్లంగి జనార్ధన్, జూటూరు మధుసూదన్ రావు, కామిశెట్టి కృష్ణమూర్తి, ఎం వి ఎన్ ప్రభు పాల్గొన్నారు.

## నారాయణ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి

కడప ఎడ్యుకేషన్, ఆగస్టు 3, ప్రభాతవార్త:

నారాయణ విద్యా సంస్థలు ప్రభుత్వ నిబంధనలను ఉల్లంగిస్తూ విచ్చల విడిగా అక్రమాలకు పాల్పడుతున్నారని వెంటనే కళాశాలలో గుర్తింపును రద్దు చేసి క్రిమినల్ కేసు నమోదు చేయాలని అఖిల భారత విద్యార్థి బ్లాక్ రాష్ట్ర అధ్యక్షుడు జయవర్ధన్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఆర్ఐఓ రమణ రాజుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జయవర్ధన్ మాట్లాడుతూ కడప జిల్లా సి.కె.దిన్నె మండలం కేఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాల వద్ద నెలకొని ఉన్న నారాయణ బాలికల కళాశాల ప్రభుత్వ అనుమతులు లేకపోయినా, యాజమాన్యం అక్రమాలకు పాల్పడుతూ తల్లిదండ్రుల నుంచి లక్షలాది రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కళాశాల నిర్వహిస్తున్నారని ఆయన వాపోయారు. ఇప్పటికైనా నారాయణ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోలేక పోతే అఖిల భారత విద్యార్థి బ్లాక్ ఏఐఎస్బీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహి స్తామని హెచ్చ రించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఓబయ్య పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



బద్వేలు అర్బన్, ఆగస్టు 3 ప్రభాతవార్త :

సీజనల్ వ్యాదుల పై అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ తొట్టిగారిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ పి. జోత్స్న పేర్కొన్నారు. గురువారం మండలంలోని రాజుపాలెం సచివాలయం పరిధిలో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్యం పైన తీసుకోవలసిన జాగ్రత్తలు సీజనల్ వ్యాధులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత ఉండి, సంక్రమణ, అసంక్రమ వ్యాదులు అయినటువంటి బీపీ, షుగర్, గుండె వ్యాదులుకు ప్రభుత్వం వారు ఈ ప్రోగ్రాం ద్వారా 14 పరీక్షలు చేయబడునని. చిన్నపిల్లలకు, బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు మంచంలో ఉన్న వారికీ వైద్యం చేసి వైద్య సేవలను అందిస్తామన్నారు.. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సెంటర్ ప్రాథమిక పాఠశాలను దర్శించి ప్రజలకు, విద్యార్థిని, విద్యార్థులకు ఆగస్టు 10వ తారీఖున జరుగు జాతీయ పురుగుల దినోత్సవం గురించి వ్యక్తిగత పరిశుభ్రత గురించి వివరించారు. .ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటరు బి. వెంగయ్య, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ చంద్రావతి హెల్త్ సూపర్వైజర్ కే.వెంకటమ్మ హెల్త్ అసిస్టెంట్ జనార్దన్ కాశీం ఏఎన్ఎం, సిహెచ్ఓ ఆశా, 104 సిబ్బంది పాల్గొన్నారు.

## చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం

### - ఎంపీడీవో సురేంద్రనాథ్



తంబళ్లపల్లె, ఆగస్టు 3, ప్రభాతవార్త:

నేటి సమాజం పోషక విలువలు లేని ఆహారరంతో అనారోగ్యం పాలు కాకుండా చిరుధాన్యాలతో తయారు చేసుకొనే ఆహార పదార్థాలతో ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యం పొందాలని ఎంపీడీవో సురేంద్రనాథ్ సూచించారు. గురువారం తంబళ్లపల్లె మండల కేంద్రంలో సీడ్ మల్లికార్జున ఏర్పాటు చేసిన శ్రీసాయి చిరు ధాన్యాల విక్రయ కేంద్రాన్ని ఎంపీడీవోతో పాటు సర్పంచ్ నీలూఫర్లు ప్రారం భించారు. పోషక విలువున్న కొర్రలు, జొన్నలు, రాగులు ఎక్కువగా తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి మనిషి ఆహారంలో పోషక విలువలు అవసరమన్నారు.

## పౌష్టికాహారం పంపిణీ



పెండ్లిమర్రి, ఆగస్టు 3, ప్రభాతవార్త:

మండల పరిధిలోని చెర్లోపల్లి గ్రామ పంచాయతీ చెర్లోపల్లి అంగన్వాడీ కేంద్రంలో డా.వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్లను చెర్లోపల్లి సర్పంచ్ సంగటి గంగిరెడ్డి మరియు అంగన్వాడీ టీచర్ వరలక్ష్మీలు పంపిణీ చేశారు. గర్భవతులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని గంగిరెడ్డి కోరారు. సంపూర్ణ పోషణలో భాగంగా 3 కేజీల బియ్యం, ఒక కేజీ కందిపప్పు, ఆయిల్, అటుకులు, రాగి పిండి, కర్జూరాలు, బెల్లం చిక్కీలు, గుడ్లు, పాలు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో గర్బవతులు, బాలింతలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కెఎస్ఆర్ఎం కళాశాలలో సినిమా షూటింగ్



కడప,ఆగస్టు 3 ప్రభాతవార్తః

విశ్వ కార్తిక్ ఆయేషి పటేల్ నటీ నటులు జంటగా నటించనున్న కలియుగం పట్టణంలో అనే సినిమా షూటింగ్ ప్రారంభోత్సవ కార్యక్రమం కడప నగర శివారులోని కెఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాలలో నాని మూవీ వర్క్స్ వారి ఆధ్వర్యంలో నేడు షూటింగ్ ప్రారంభోత్సవం ఉత్సాహంగా నిర్వహించారు. ఈ చిత్ర నిర్మాత కందుల గ్రూప్ విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని), చిత్ర దర్శకులు రమాకాంత్ రెడ్డి, కళాశాల ప్రాంగణంలో, సన్నివేశాలను రూపొందించారు, అనంతరం ఒక పాటకు సంగీత సాహిత్యాన్ని రూపకల్పన చేశారు. ఈ సందర్భంగా చిత్త దర్శకులు రమాకాంత్ రెడ్డి మాట్లాడుతూ కథా సారాంశం కలియుగంలో తల్లి ప్రేమ లేని మానవుని జీవితం దుర్భరమైన జీవితమని సినిమా యొక్క ముఖ్య సారాంశం అని తెలియజేస్తూ, అనంతరం చిత్ర నిర్మాత, కందుల విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) మాట్లాడుతూ ఈ సినిమా సమాజానికి మంచి సందేశం ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ విజయవంతం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిత్ర డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ చరణ్ మాధవనేని, ఎడిటర్ గ్యారి, సంగీత దర్శకులు అజయ్ అరసాద, సాహిత్యం చంద్రబోస్, భాస్కర భట్ల, స్టంట్ ప్రేమ్ సన్, ఆర్ట్ రవి బాబు, కొరియోగ్రాఫర్ మోయిన్ మాస్టర్, కళాశాల కరస్పాండెంట్, సెక్రటరీ కందుల రాజేశ్వరమ్మ, ప్రిన్సిపాల్ డాక్టర్ వి.ఎస్.ఎస్ మూర్తి, కేఎల్ఎం మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎంవి రత్నమ్మ అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ శ్రీ పి ప్రేమ్ కుమార్, కళాశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : సీఐ



దువ్వూరు, ఆగస్టు 3, ప్రభాతవార్త:

వాహనదారులు వాహనాలు నడిపే సమయంలో ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని మైదుకూరు రూరల్ సీఐ శ్రీనాథ్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని ఎర్రబల్లె క్రాస్ రోడ్డు వివిధ వాహనాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహనాలకు రికార్డులు సక్రమంగా లేకపోవడంతో జరిమానా విధించారు. ఎవరైనా డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నారన్న అనుమానంతో బ్రీతింగ్ అనలైజరుతో పరీక్షించారు. రూరల్ సీఐగా బాధ్యతలు చేపట్టడంతో పోలీసు స్టేషన్‌ను తనిఖీ చేశారు. కేసుల వివరాలు, రికార్డులు పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. గ్రామాల్లో శాంతిభద్రతలను సక్రమంగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై శ్రీనివాసులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ సంపూర్ణ పోషణ- టేక్‌హోమ్ రేషన్ పంపిణీ



కేవి.పల్లె, ఆగస్టు 3 ప్రభాతవార్తః

స్తానిక ఎంపీడీఓ కార్యాలయంలో గర్భవతులకు టేక్ హోమ్ రేషన్ ఇంటి వద్దకే సరుకులు పంపిణీ కార్యక్రమం నిర్వ హించారు. ఇంటి వద్దకే సరుకులు పంపిణీ, శ్రీమంతాలు, అన్నప్రాసన, తల్లిపాల ప్రాముఖ్యత గురించి గర్భవతులకు వివరించారు. ఈ కార్యక్రమానికిముఖ్య అతిధిగా జడ్పీటీసీ గజ్జల శ్రుతి, మండల కన్వీనర్ వెంకటరమణారెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు, ఏఎంసీ ఛైర్మన్ యల్లయ్య, ఎంఈఓ రెడ్డిబాషా, ఏపీఎం మండల సర్పంచిలు, ఎంపీటీసీలు, మహిళా పోలీసులు, సీడీపీఓ రాజమ్మ, భారతి, శంకరమ్మ, అన్నపూర్ణ అంగన్ వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుటుంబ వైద్యుల విధానాన్ని పటిష్టంగా అమలు చేయాలి



కేవి.పల్లె, ఆగస్టు 3 ప్రభాతవార్తః

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక కార్యక్రమమైన కుటుంబ వైద్యుల విధానాన్ని పటిష్టంగా అమలు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కొండయ్య గురు వారం ఆదేశించారు. కేవి.పల్లె మండలంలోని గర్నిమిట్ట పీహెచ్‌సీ పరిధిలోని మిన్నంరెడ్డిగారిపల్లె గ్రామంలో 104 వాహనం ద్వారా నిర్వహించబడుతున్న కుటుంబ వైద్యుల విధానాన్ని ఆయన ఆకస్మికంగా తనికీచేశారు. రిజిస్టర్లు , మందు నిల్వ, వ్యాధి నిర్ధారణ పరీక్షలు, గర్భవతులు, బాలింతల నమోదు, రక్త పోటు , మధుమేహ వ్యాధులు గల రోగుల వివరాలను ఈ- సంజీవిని నందు నమోదును వారికి అందిస్తున్న సేవల నాణ్తను పరిశీలించారు. గ్రామంలోని అంగన్ వాడీ కేంద్రంను సందర్శించి పిల్లల ఎదుగుదలకు సంబంధించిన ఎత్తు, బరువుల నమోదు వివరాలను తనిఖీచేశారు. పోషకాహార లోపం గల పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల్లో ఎవరైనా రక్తహీనతతో బాధపడుతున్నారా అని విచారించారు ప్రతి గురువారం విద్యార్థులకు అందజేసే ఐరన్ మందులు పంపిణీని తనిఖీచేశారు కార్యక్రమంలో వైద్యాధికారి శ్యామల, హెల్త్ ఎద్యుకేటర్ బల రామరాజు, ఆరోగ్య విస్తరణాధికారి కష్ణయ్య, సిబ్బంది లోకేశ్వరి, రహీనాబేగం, 104 ఇబ్బంది రెడ్డిమోహన్ పాల్గొన్నారు.

## న్యాయం చేయాలని అధికారులకు విజ్ఞప్తి..



కడప కార్పొరేషన్, ఆగస్టు 3, ప్రభాతవార్త:

కుటుంబానికి జీవనాధారమైన చిన్న పాటి ఉద్యోగం నుంచి అన్యాయంగా నన్ను తొలగించడం బాధాకరమని చంద్రమౌళి హైస్కూలులో పనిచేస్తున్న అటెండర్ అక్కిదాసరి ఏసు రత్నం విచారణ వ్యక్తం చేశారు. జీతం రాక కుటుంబ పోష ణకు ఇబ్బంది ఏర్పడిందన్నారు. మా పిల్లల చదువులకు ఫీజులు చెల్లించలేని పరిస్థితి ఏర్పడిందని బాధను వ్యక్తం చేశారు. గురువారం ఓంశాంతినగర్‌లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ విధులు సక్రమంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. స్కూల్లో అడ్మిషన్ల కోసం మైదుకూరు, పోరుమామిళ్ల, మార్కాపురం వంటి వివిధ ప్రాంతాలకు వెళ్లి విద్యార్థులను చేర్పించినట్లు తెలిపారు. కష్టపడి పని చేస్తున్నప్పటికీ స్కూల్‌లో వేధింపులకు, అవమానాలకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఒర్పుగా ఉన్నప్పటికీ వేధింపులు ఎక్కువయ్యా యని విచారణ వ్యక్తం చేశారు. విషయాన్ని పైఅధి కారుల దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. సర్దుకుపోమని అధికారులు సూచించి నప్పటికీ కక్ష కట్టి వేధింపులకు గురి చేశారని ఆరోపించారు. విచారణ చేపట్టి న్యాయం చేయాలని విధుల్లోకి తిరిగి నన్ను చేర్చుకోవాలని జిల్లా కలెక్టరుకు విజ్ఞప్తి చేశారు. అలాగే బదిలీ కూడా చేయాలని కోరారు. కార్యక్రమంలో భార్య అరుణ కుమారి, కుమారులు మెరీన్, ప్రభుకుమార్ పాల్గొన్నారు.

## గజ్జల శీనురెడ్డి గుండెల్లో మంత్రి పెద్దిరెడ్డి

కేవి.పల్లె, ఆగస్టు 3 ప్రభాతవార్తః

మండలం వైకాపా యుజవన కన్వీనర్ గజ్జల శీనురెడ్డి రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి పై ఉన్న అభిమానాన్ని ఇలా చాటు కున్నారు. ఇటీవల నిర్మించిన తన నూతన ఇంటి గోడకు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చిత్రపటాన్ని గీయించారు. ఎక్క డా లేని విధంగా చిత్రపటాన్ని గీయంచడం వల్ల చుట్టుపక్కల వారు ఆసక్తిగా తిల కిస్తున్నారు. ఈబొమ్మనే వేసి గజ్జల శీనురెడ్డి ఆయనపై ఉన్న భక్తిని చాటు కున్నారు. ఎక్కడా లేని విధంగా ఆయన బొమ్మను గోడకు వేయడం వల్ల ప్రతి ఒక్కరు ఆసక్తిగా చూస్తున్నారు.

## ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి



వాల్మీకిపురం,ఆగస్టు 3 ప్రభాతవార్తః

రాజ్యాంగ బద్ధమైన ఓటుహక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దొంగ ఓట్లు ఉన్నా, చనిపోయన వ్యక్తుల వివరాలు ఉన్నా నిర్భయంగా రెవెన్యూ అధికారులకు తెలియజేయాలని తెదేపా రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి వలిగట్ల వెంకటరమణ, మండల తెదేపా అధ్యక్షులు గుర్రం మల్లికార్జున రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం పట్టణం లోని బజారు వీధిలో బీఎల్ఓ, తెదేపా ఆధ్వర్యంలోని బీఎల్‌ఏ సహాయంతో తెదేపా నాయకులు ఇంటింట పర్యటించి మై తెదేపా యాప్ ద్వారా హౌస్ మ్యాపింగ్‌తో పాటు ఓటరు జాబితాను సరి చూశారు. ఈసందర్భంగా తెదేపా రాజంపేట పార్లమెంటరీ ఎస్సీ సెల్ అధ్యక్షులు గాంధీపేట రమణ మాట్లాడుతూ మండలంలో నూతన ఓటర్ల జాబితా లో తప్పులు ఉన్నాయని స్థానికంగా ఉన్న వ్యక్తుల పేర్లు జాబితాలో తొల గించడం బాధాకర మన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, తెదేపా నాయ కులు కోసూరి చంద్రమౌళి, రాజేంద్రాచారి, పీవీ నారాయణ, ఆనంద్, రమేష్ పాల్గొన్నారు.

## సర్వీసులను ఒకే డివిజన్‌లో ఉంచాలి



పీలేరు, ఆగస్టు 3 ప్రభాతవార్తః

పీలేరు పంచాయతీలోని అన్ని విద్యుత్ సర్వీసులను ఒకే డివిజన్ పరిధిలోకి మార్చాలని పీలేరు సర్పంచి హబీబ్‌బాషా గురువారం పీలేరుకు వచ్చిన ఎస్పీడీసీఎల్ ఎస్ఈ కష్ణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా సర్పంచి మాట్లాడుతూ పట్టణంలో మొత్తం18500 సర్వీసులు ఉన్నాయని, అందులో 3500 సర్వీసులను ఒక డివిజన్ లోకి మిగిలిన సర్వీసులను మరో డివిజన్‌లో ఉన్నాయి. మొత్తం సర్వీసులను ఒకే డివిజన్‌లోకి అర్బన్ డివిజన్ లోకే మార్చడం వలన సౌకర్యంగా ఉంటుందని కోరారు.

## ముగిసిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం



కమలాపురం, ఆగస్టు 3, ప్రభాతవార్త:

కమలాపురం పట్టణంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ముగి సింది. ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, సి.కె.దిన్నె జడ్పీటీసీ నరేన్ రామాం జుల రెడ్డి, హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించి అర్హులైన ప్రజలందరికీ ప్రభుత్వం అందించే పథకాలను అందించాలని తెలిపారు. అనంతరం వచ్చిన ఉద్యోగులకు నాయకులకు నగర పంచాయతీ వైస్ ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్వీఎన్ఆర్ కుప్పూరు మోహన్‌రెడ్డి, కౌన్సిలర్లు గెంటెం సుగంధి, బెల్లం దానం, కొర్రపాటి శరత్‌బాబు, మండల స్థాయి అధికారులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పైప్‌లైన్ మరమ్మతులు పూర్తి చేస్తాం..



కడప కార్పొరేషన్, ఆగస్టు 3, ప్రభాతవార్త:

కడప నగరం మాచుపల్లి, ఉక్కాయపల్లిలోని పాత డంపింగ్ యార్డు దగ్గర పైపులైన్ దెబ్బతినడంతో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడిందని కడప కార్పొరేషన్ సూపరింటెండెంట్ ఇంజినీర్ రత్నాల రాజు పేర్కొన్నారు. పైపులైనుకు మరమ్మతులు పూర్తి చేసినట్లు చెప్పారు. పెద్దదర్గా దగ్గర పైప్‌కు కూడా డ్యామేజ్ అయినట్లు చెప్పారు. మరమ్మతులు జరుగుతున్నాయన్నారు. గురువారం కడప నగరపాలక సంస్థలోని తన ఛాంబర్‌లో విలేకరులతో ఎస్ఈ రత్నాలరాజు, ఏఈ మణిగోపాల్‌రెడ్డిలు మాట్లాడారు. పైపులైన్ డామేజ్‌ల కారణంగా నగరంలో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడిందన్నారు. మరమ్మతులు చేశామని చెప్పారు. నీటిని పొదుపుగా వాడుకోవాలని నగరవాసులకు సూచించారు.

## తల్లిపాల వారోత్సవాల ర్యాలీ విజయవంతం



కలికిరి, ఆగస్టు 3, ప్రభాతవార్త:

మండలంలోని మర్రికుంటపల్లె పంచా యతీలోని అంగన్‌వాడీ సెంటర్‌లో గురువారం ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల ర్యాలీ కార్యక్రమం విజయవంతమైంది. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ ముఖ్య అతిథిగా హాజరై ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే తప్పనిసరిగా ముర్రుపాలు పట్టించాలని గర్భవతులకు, బాలింతలకు సూచించారు. తల్లి పాల వల్ల బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరగడంతో పాటు పోషక విలువలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో గర్భవతులు, బాలింతలకు వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్లను సర్పంచ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాజారెడ్డి, ఉపాధ్యాయులు, వెంకటరమణారెడ్డి, చాముండేశ్వరయ్య, ఉమాదేవి, విజయ్ కుమార్, అంగన్‌వాడీ కార్యకర్తలు శాంతమ్మ, నాగరత్న, ఆశా కార్యకర్తలు మంజుల, సుమలత, తల్లులు, బాలింతలు, గర్భవతులు పాల్గొన్నారు.

## కలికిరి సబ్ యూనిట్ అధికారిగా ముజీబ్ బాషా



కలికిరి, ఆగస్టు 3, ప్రభాతవార్త:

కలికిరి సబ్ యూనిట్ అధికారిగా ఎస్.ముజీబ్ బాషాను నియమిస్తూ వైద్య ఆరోగ్య శాఖ రీజనల్ డైరెక్టర్ అనీల్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. కలకడ మండలం ఎర్రకోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ సూపర్‌వైజర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎస్.ముజీబ్ బాషాకు కలికిరి సబ్ యూనిట్ అధికారిగా పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఆయన సబ్ యూనిట్ అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ముజీబ్ బాషా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు.

## సీసీ కెమెరాలపై దుకాణ యజమానులకు అవగాహన



కలికిరి, ఆగస్టు 3, ప్రభాతవార్త:

కలికిరి మండలంలోని దుకాణ యజమానులకు ఎస్సై ఎస్.కె.రహీముల్లా ఆదేశాల మేరకు పోలీసు సిబ్బంది దుకాణాల వద్దకు వెళ్లి సీసీ కెమెరాల నిర్వహణపై దుకాణదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా దుకాణాలలో సీసీ కెమెరాల పట్ల ఎలా అప్రమత్తంగా ఉండాలి, ఏ విధంగా అమర్చుకోవాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు. అదే విధంగా దుకాణాలకు వచ్చే వినియోగదారులపై యజమానులు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. కార్యక్రమంలో కానిస్టేబుళ్లు లక్ష్మీనారాయణ, దినేష్ పాల్గొన్నారు.

## దాతల సేవలు అభినందనీయం

### ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి. సుబ్బారావు



బద్వేలు అర్బన్, ఆగస్టు 3 ప్రభాతవార్త :

దాతల సేవలు సంతోష కరమని ఆర్యవైశ్య వర్తక సంగం అధ్యక్షులు కే.వీ సుబ్బారావు సెక్రెటరీ కొలిశెట్టి నాగరాజా గౌరవ అధ్యక్షుడు పి.వి.ఎన్ ప్రసాద్ ట్రెజరర్ ఇమ్మడిశెట్టి చంద్రశేఖర్ జాయింట్ సెక్రెటరీ సగల సురేష్ బాబు వైస్ ప్రెసిడెంట్ మునగ చలమయ్య తో పాటు పలువురు కమిటీ సభ్యులు అన్నారు, పట్టణంలోని మైదుకూరు రోడ్డులోని ఆర్యవైశ్య స్మశాన వాటికలో ఇటీవల దాతల సహకారంతో ఏర్పాటు చేసిన పలు రకాల మౌలిక వసతులు గదులను, ఆర్ సి శివుని విగ్రహం, వైకుంఠ రథం షెడ్డు కర్మకాండాల గదులు, తోపాటు రకాల నిర్మాణం చేపట్టినవి దాతల చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు, ఆర్యవైశ్య స్మశాన వాటికలో భాగంగా శ్రీ కన్యకా పరమేశ్వరి షాపింగ్ కాంప్లెక్స్ ప్రధాన రహదారి ప్రక్కన ముఖ ద్వారం (ఆర్చి) సగల రాధాకృష్ణమూర్తి సతీమణి రాణీ ప్రమీల శివుని విగ్రహం కొలిశెట్టి సత్యనారాయణ, వెంకటసుబ్బయ్య, లక్ష్మణ గుప్తా, రమేష్, వైకుంఠ రథం మరియు రూముకు లహరి మెడికల్ స్టోర్ సముద్రాల రాధాకృష్ణమూర్తి సతీమణి ప్రణీత,కర్మకాండల రూముకు మాలేపాటి సునీల్ కుమార్, సురేంద్రబాబు, సురేష్ బాబు, కర్మ కండల రూము నందు అస్థికలు భద్రపరచు లాకర్లు మరియు టేబుల్ సముద్రాల సుబ్బారావు (గురు) సతీమణి పద్మావతి, కీర్తిశేషులు దర్శి సుబ్బరాయుడు కుమారుడు వెంకటేశ్వర్లు, దహన వాటిక ఘాట్లు కీర్తిశేషులు కనుమర్లపూటి గురునాథం (నెల్లూరు) కుటుంబ సభ్యులు కీర్తిశేషులు దరిశా రామయ్య కుటుంబ సభ్యులు కీర్తిశేషులు కొప్పరపు సుబ్బరాయుడు కుటుంబ సభ్యులు ముందుకొచ్చి సహకరించడం ఎంతో సంతోషకరమని ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కే.వీ సుబ్బారావు సెక్రెటరీ కొలిశెట్టి నాగరాజ గౌరవ అధ్యక్షులు పి.వి.యన్ ప్రసాద్ అన్నారు, అనంతరం వారు మాట్లాడుతూ ఆర్యవైశ్య దాతల సహాయ సహకారాలతో మైదుకూరు రోడ్డులోని స్మశాన వాటికలో అవసరమైన అన్ని రకాల మౌలిక వసతువులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే కమిటీ సభ్యులు దాతల సహకారంతో వైకుంఠ రథం, ఆర్ సి, శివుని విగ్రహం, కర్మకాండలు చేసుకొనుటకు ప్రత్యేక గదులు, గదులలో అవసరమైన సామాగ్రి, షెడ్లను ఏర్పాటు చేయడం జరిగిందని తాము చేస్తున్న ప్రతి కార్యక్రమానికి ఆర్యవైశ్య దాతలు అందరూ ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందజేయడం ఎంతో సంతోషించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో సత్య టౌన్షిప్ అధినేత సముద్రాల సుబ్బారావు సముద్రాల రాధాకృష్ణమూర్తి సగల వెంకట సుబ్బరాయుడు, సగల రాధాకృష్ణమూర్తి, సగల పెద్ద సుబ్రహ్మణ్యం సురే వెంకటసుబ్బయ్య గుబ్బ వెంకటసుబ్బయ్య తోపాటు పలువురు ఆర్యవైశ్య వర్తక సంఘం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మెఘా ఉచిత వైద్య శిబిరానికి విశేషస్పందన

### 75మందికి ఉచిత గుండె ఆపరేషన్‌లు



పెద్దమండ్యం ఆగస్టు 3 ప్రభాతవార్త

కలిచెర్లలో గురువారం నిర్వహించిన ఉచిత మెఘా వైద్య శిబిరానికి విశేష స్పందనలభించింది. వోపికి సుమారు 2వేల మంది హాజరయ్యారు. సుదీర్ఘ వ్యాదులు, క్యాన్సర్ షుగర్, గుండెసంబదిత, చర్మ, కంటి, పంటి, కామెర్ల వ్యాదులకు డాక్టర్లు చికిత్సలు నిర్వహించారు. కడప పీఠాదిపతి అయిన సయ్యద్ మహుమ్మద్ ఆరిఫుల్లా హుస్సేని ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించడం మండలంలో ఇదే మొదటిసారి అన్నారు. అందరికి ఉచితమందులు, భోజన వసతులు కల్పించారు. ఇందులో పాల్గొన్న మండల అధికారులు, గురువుగారి అనుచరులు అన్ని విధాలుగా సహాయసహకారాలు అందించినందుకు గురువుగారు కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్లు స్వచ్ఛందగా పాల్గొని సేవలు అందించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటి అధ్యక్షులు, మేనేజర్ బాఖీసాబ్, వక్ఫబోర్డుఛేర్మెన్ కరీముల్లా, తదితరులు హాజరయ్యారు.

## పోలీసులూ... స్కూల్ వ్యాన్‌లు నడుపుతున్న డ్రైవర్లకు లైసెన్సులు ఉన్నాయా?

రైల్వేకోడూరు రూరల్, ఆగస్టు 3 ప్రభాతవార్త

రైల్వేకోడూరు పట్టణంలో స్కూల్ వ్యాన్లు నడుతున్న డ్రైవర్లకు లైసెన్సులు ఎవరికి లేవని, పాఠశాలలో చదువుతున్న చిన్నారుల తల్లిదండ్రులు తెలిపారు. దీనిపై పోలీసు అధికారులు క్షుణ్ణంగా వారిపై విచారణ చేపట్టాలని వారు కోరుతున్నారు. అదేకోవలో కొంతమంది మద్యం మత్తులోనే వాహనాలు నడుపుతూ విధులు నిర్వహిస్తున్నారని మరికొంతమంది తల్లిదండ్రులు పోలీసులను కోరుతున్నారు. అభం శుభం తెలియని చిన్నారులు స్కూలుకు వెళ్లాలనే సదుద్దేశ్యంతో తల్లిదండ్రులు వ్యాన్లలో ఎక్కించి పంపించడం తిరిగి ఇంటికి వచ్చేంతవరకు బిక్కు బిక్కుమంటూ తల్లిదండ్రులు ఎదురు చూస్తుంటారని, తిరిగి ఇళ్లు చేరే వరకు భగవంతునిపై భారం వేసి ఎదురు చూస్తుంటారు. ముఖ్యంగా ఈ వ్యాన్లు తోలే డ్రైవర్లు అతి చిన్నవయుస్సు కలిగినవారని, అతివేగంతో వ్యాన్లు నడుపుతున్నారని కూడా దీనిపై సంబంధత పోలీసులు అధికారులు, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ప్రత్యేక నిఘా ఉంచి వీటిపై సమగ్ర విచారణ చేపట్టాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

## ఫ్యామిలీ ఫిజియన్‌ను సద్వినియోగం చేసుకోండి : డాక్టర్ సృజన



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్

నందలూరు, ఆగస్టు 3 ప్రభాతవార్త

నందలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఫ్యామిలీ ఫిజిషియన్‌లో భాగంగా డాక్టర్ సృజన నల్లతిమ్మాయపల్లెలో విలేజ్ హెల్త్ క్లీనిక్‌ను సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొత్తం జనరల్ ఓపి 150, గర్భిణీ స్త్రీలు 6 మంది, మధుమేహం, రక్తపోటు 80 మంది, ఎన్‌సిడి స్క్రీనింగ్ చేయడం జరిగిందని ఆమె తెలిపారు అనంతరం ఇంటింటి సర్వే, అంగన్వాడి సెంటర్లను తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి లక్ష్మీదేవి, ఎంపిహెచ్ఎ లక్ష్మయ్య, ఎఎన్ఎం పద్మావతి, ఆశా గౌరిలు పాల్గొన్నారు.

## ఎఎస్ఐ నరసింహులు అనారోగ్యంతో మృతి

### నివాళులర్పించిన ఎఎస్‌పి రాజ్‌కమల్



రైల్వేకోడూరు రూరల్, ఆగస్టు 3 ప్రభాతవార్త

రాజంపేటలో అసిస్టెంట్ సబ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న నరసింహులు(61) అనారోగ్యంతో గురువారం తెల్లవారుజామున మృతిచెందినట్లు బంధువులు తెలిపారు. ఎఎస్ఐ నరసింహులు రైల్వేకోడూరు మండలంలోని ఎస్.ఉప్పరపల్లె ఎగువ హరిజనవాడకు చెందినవారు. మృతునికి జిల్లాలో అనేకచోట్ల పోలీసుశాఖ నందు సమర్థ వంతంగా విధులు నిర్వహించి 100 నరసింహులుగా ఆయన పేరుగాంచారు. మృతుడికి భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. సమాచారం తెలుసుకున్న రాయచోటి ఎఎస్ఐ రాజ్‌కమల్, రాజంపేట డిఎస్‌పి చైతన్య, కోడూరు ఇన్‌ఛార్జి సిఐ ఎస్‌వి నరసింహారావు, రైల్వేకోడూరు ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఐడి పార్టీ విజయభాస్కర్, పోలీసు సిబ్బంది శ్రద్ధాంజలి ఘటించారు.

## కుప్పంతో సహా 175 సీట్లు మేమేగెలుస్తాం

### ఎమ్మెల్యే ద్వారకనాధరెడ్డి

పెద్దమండ్యం ఆగస్టు 3 ప్రభాతవార్త

కుప్పంతోసహా 175కు 175 సీట్లు వైసీపీగెలుస్తుందని తంబళ్ళపల్లె ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి ధీమా వ్యక్తంచేశారు. గురువారం మౌలాకాపహాడ్ నందు కడప గురువులు సయ్యద్ ఆరీఫుల్లా హుస్సేని ఆధ్వర్యంలో నిర్వహించినా మెఘావైద్య ఉచితవైద్యశిబిరం కార్యక్రమానికి ఎమ్మెల్యేలు ద్వారకనాథరెడ్డి, నవాజ్‌బాషాలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 14సంవత్సరాలుగా ముఖ్య మంత్రిగాఉన్న చంద్రబాబునాయుడు చేయలేని అభివద్ధి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 4స ంవత్సరాల్లో చేసిచూపించారని అన్నారు. జగనన్నసురక్ష కార్యక్రమంలో 97 శాతం విజయం సాధించామని కొనియాడారు. చంద్రబాబు ఎప్పుడైన గడపగడపకు వెళ్ళి ప్రజల సమస్యలు అడిగారా, పరిష్కరించారా అనిఎద్దేవా చేశారు. వైసీపి ప్రభుత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించామని అందుకే మమ్మల్ని ప్రజలు ఆదరిస్తున్నట్లు తెలిపారు. జగన్ సురక్షలో అందరి అధికారులు చాలా కష్టపడి విధులు నిర్వహించి సురక్షపథకాన్ని విజయవంతం చశారని వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ జకియాఖాన్, వక్ఫ్ బోర్డ్‌చేర్మెన్ కరీముల్లా తాసీల్దార్‌రాము. ఎంపిడివోశ్రీధర్, ఎంపిపిపూర్ణచ ద్రికా, రమేష్, సర్పంచులు, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాద బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే చేతుల మీదుగా పరిహారం అందచేత



చిన్నమండెం, ఆగస్టు 03ప్రభాతవార్త:

చిన్నమండెం మండలం కలిబండకు చెందిన ఇంజనీరింగ్ విద్యార్థి బాలకృష్ణారెడ్డి విద్యుదాఘాతంతో మృతి చెందారు. బాధిత కుటుంబానికి రూ.5 లక్షల పరిహారాన్ని ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ పరిహారపు ఉత్తర్వులను జడ్పీ మాజీ వైస్ ఛైర్మెన్ దేవనాథరెడ్డితో కలసి శ్రీకాంత్‌రెడ్డి అందజేశారు. పరిహారం అందడంపై బాధిత కుటుంబం ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో ఎపిఎస్ పిడిసిఎల్ ఈఈ చంద్రశేఖర్‌రెడ్డి, ఏడి చిన్నస్వామినాయక్, టక్నికల్ ఏఈ నరేంద్రనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ఇంటిపేరు మార్పు**

ఆకేపాటి సనయగారి సాయి ప్రవీణ్ కుమార్ రెడ్డి (పాతపేరు) తండ్రి : ఆకేపాటి సనయగారి రాజగోపాల్ రెడ్డి, ఇంటి నెం. 1, బొమ్మవరం (గ్రా), ఒబులవారిపల్లె (మం), అన్నమయ్య జిల్లా. ఎ.పి., ఈ రోజు నుండి ఆకేపాటి సాయి ప్రవీణ్ కుమార్ రెడ్డి, తండ్రి : ఆకేపాటి రాజగోపాల్ రెడ్డి

**NAME CHANGE**

Laxmi Devi (Old Name) W/o. N. Venkata Subba Rao Racha palli (V&P), Ontimitta (M), Y.S.R. Kadapa, A.P., Now I am change my name Nandiman dalam Laxmi Devi (New Name)

# నేరాల నియంత్రణలో డిఎస్పి బేష్

## జిల్లా ఎస్పిచే ప్రశంసాపత్రం ప్రధానం

**మదనపల్లె, ఆగస్టు 3 ప్రభాతవార్త :**



మదనపల్లె పోలీస్ సబ్‌డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో డిఎస్పి కేశప్ప చేసిన కృషి బేష్ అంటూ జిల్లా ఎస్పి గంగాధర్‌రావు అభినందించారు. ఈమేరకు ఆయన జిల్లా ఎస్పి కార్యా లయంలో రెండు రోజుల క్రితం డిఎస్పి కేశప్పకు ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డిఎస్పి గురువారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ మదనపల్లె డివిజన్ పరిధిలో ప్రణాళిక బద్ధంగా నేరాల నియంత్రణకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. డివిజన్‌లో అన్ని శాఖల సమన్వయంతో పనిచేసి శాంతిభద్రతలను పరిరక్షించడం జరిగిందన్నారు. 2023 అర్థసంవత్సరానికి సంబంధించి కిడ్నాప్‌లు, హత్యాయత్నాలు, రోడ్డు ప్రమాదాలు, చోరీలు, ఘర్షణలు, జూదాలు నియంత్రణకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. మహిళలపై జరిగే నేరాలను కూడా నియంత్రించడం జరిగిందన్నారు. పోలీస్‌శాఖలో ప్రజలకు నమ్మకం, విశ్వాసం పొందేలా వ్యవహరించడం జరిగిందన్నారు. రౌడీషీటర్ల కదలికలపై గట్టినిఘా ఏర్పాటు చేసి ముఠాలు ఏర్పరచుకోకుండా చర్యలు చేపట్టామన్నారు. జైలునుంచి విడుదల అయిన పాత నేరస్థుల స్థితిగతులపై కూడా నిరంతరం నిఘా ఉంచడం జరుగుతుందన్నారు. డివిజన్‌లో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందన్నారు. డిఎస్పిని జిల్లా ఎస్పి ప్రశంసించడం పట్ల పట్టణంలోని పలువురు ప్రజాసంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు డిఎస్పిని అభినందించారు.

# పోషక ఆహారంతోనే గర్భిణీలకు ఆరోగ్యం

## కురవంక సర్పంచ్ చలపతి

**మదనపల్లె, ఆగస్టు 3 ప్రభాతవార్త :**



పోషక ఆహారంతోనే గర్భిణీలు ఆరోగ్యంగా ఉంటారని కురవంక సర్పంచ్ పసుపు లేటి చలపతి తెలిపారు. గురువారం కురవంక గ్రామ పంచాయితీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో సర్పంచ్ వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్లును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు ప్రభుత్వం మంజూరు చేసిన వైఎస్ఆర్ సంపూర్ణ కిట్లును సద్వినియోగం చేసుకోవా లన్నారు. గర్భిణీలు ఆరోగ్యవంతులుగా ఉంటేనే పిల్లలు ఆరోగ్యవంతులుగా పుడుతారన్నారు. కిట్లులో పోషక ఆహారంతో కూడిన పదార్థాలు ఉంటా యన్నారు. ప్రతి మహిళా ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ బాబామస్తాన్, మహిళలు పాల్గొన్నారు.

# అనాధలకు ఆర్థికసాయం అందజేత

## మానవత్వాన్ని ఎన్ఆర్ఐ జయచంద్రారెడ్డి

**మదనపల్లె, ఆగస్టు 3 ప్రభాతవార్త :**



బి.కొత్తకోట మండలంలోని గుట్టపాళ్యం కు చెందిన అనాధ పిల్లలకు మొరుసు కాపు సంఘం నాయకులు, ఎన్ఆర్ఐ జయచంద్రారెడ్డిలు రూ.లక్ష ఆర్థిక సాయం చేసి మానవత్వాన్ని చాటుకొన్నారు. ఇటీవల ఈ గ్రామానికి చెందిన మంజునాథ్‌రెడ్డి మృతి చెందడం అంతకుమునుపే పిల్లల తల్లి మృతి చెందడంతో పిల్లలైన నలుగురు అనాధులుగా మారారు. నలుగురు పిల్లలు హిమబిందు, మనోజ్ఞ, మృదుల, మిథున్‌రెడ్డిలను చూసిన మొరుసుకాపుసంఘం నాయకులు జయచంద్రారెడ్డి చలించి ఆర్థికసాయం అందజేశారు. మొలకలచెరువు మండలం కథిరినాయునికోటకు చెందిన ఎన్ఆర్ఐ జయచంద్రారెడ్డి నియోజకవర్గంలోని పలువురు మొరుసుకాపు కుటుంబాలకు ఆర్థికసాయం అందిచడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు ఆర్థికసాయం కాకుండా భవిష్యత్తులో విద్యాపరంగా కూడా తోడ్పాటు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మార్పూరి ఆంజినేయులు, శెట్టిపల్లి దాదం లోకనాథ్ రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, రవి చంద్రారెడ్డి, తరుగు శివారెడ్డి, జనార్ధన్‌రెడ్డి, సర్పంచ్ జయరామిరెడ్డి పాల్గొన్నారు.

# చంద్రబాబు యాత్రను జయప్రదం చేయండి

## తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు చినబాబు

**మదనపల్లె, ఆగస్టు 3 ప్రభాతవార్త :**



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు మదనపల్లెలో శుక్రవారం చేపట్టే పర్యటనను జయప్రదం చేయాలని తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబు తెలిపారు. గురువారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ హంద్రీ-నీవా ప్రాజెక్టుకు సంబంధించి, అసంపూర్తిగా ఉన్న చిప్పిలి, గుంటివారిపల్లె సమ్మర్‌స్టోరేజ్ ట్యాంకు లను చంద్రబాబునాయుడు పరిశీలించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు దొరస్వామినాయుడు, మైనార్టీ నాయ కులు పఠాన్‌ఖాదర్‌ఖాన్, మాజీ కౌన్సిలర్లు నాగరాజు, ఆంజినేయులు అరుణ్, ప్రణయ్, శ్రీరాములు పాల్గొన్నారు. అనంతరం నియోజకవర్గ టిడిపి నాయకులు శ్రీరామినేని జయరామ్‌నాయుడు విలేకర్లతో మాట్లాడుతూ చంద్ర బాబునాయుడు మదనపల్లెలో చేపట్టే పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

# బిటి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపకుల నియామకం

**మదనపల్లెక్రైం, ఆగస్టు 3 ప్రభాతవార్త :**

బిటి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపకులను నియమించగం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.ఆనంద్‌రెడ్డి తెలిపారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నూతనంగా నియామకమైన అధ్యాపకుల పోస్టులు ఇంగ్లీష్‌కు శ్రీదేవి, కెమిస్ట్రీ చిన్నిరెడ్డి, తెలుగుకు శ్రీనివాసులు, బోటనీకి శైలజలను నియమించినట్లు సూపరిండెంట్ బిఎం.శ్రీధర్‌ను నుంచి ఉత్తర్వులు అందినట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు తరగతులను యదావిధిగా జరుగుతాయని తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా చేరిన అధ్యాపకులకు, సిబ్బందిని అభినందించారు.

# రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ దుర్మరణం

**మదనపల్లెక్రైం, ఆగస్టు 3 ప్రభాతవార్త**



రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ దుర్మరణం పాలయ్యాడు. చిత్తూరుజిల్లా పుంగనూరు మండలం భీమగానిపల్లె పంచాయితీ వెంకటాద్రినగర్‌కాలనీకి చెందిన టి.ప్రసన్న కుమార్(29) తాలూకా పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పని చేస్తున్నాడు. బుధవారం రాత్రి విధులు ముగించుకొని ద్విచక్రవాహనంలో ఇంటికి వెలుతుం డగా దారిలో వాహనం అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో కానిస్టేబుల్ తీవ్రంగా గాయపడి దుర్మరణం చెందాడు. ఇటీవల రామసముద్రం పోలీస్‌స్టేషన్‌లో పనిచేసి బదిలీపై మదనపల్లె తాలూకాకు వచ్చాడు. ఇతనికి రెండు నెలలో వివాహం జరగాల్సి ఉండగా అంతలోనే రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆ కటుంబంలో విషాదచాయలు అలుముకొన్నాయి. ఈమేరకు పుంగనూరు పోలీసులు కేసు నమోదు చేశారు.

# చంద్రబాబు పర్యటన విజయవంతం చేయండి

**నిమ్మనపల్లె, ఆగస్టు 3 ప్రభాతవార్త :**



తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు శుక్రవారం మదనపల్లె పర్యటనను విజయవంతం చేయాలని నిమ్మనపల్లెలో టిడిపి నాయకులు గురువారం సమావేశం నిర్వహించి బాబు పర్యటనను విజయవంతం చేయాలన్నారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ దొమ్మలపాటి రమేష్ ఆదేశాల ప్రకారం కార్యకర్తలు ముందుండి బాబు యాత్రను విజయవంతం చేయాలనికోరారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు రెడ్డప్పరెడ్డి, సుధాకర్‌రావు, మునిరత్నం, మల్లికార్జున, రమణ, విజయ్, భూపతి, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# బాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం...

## మాజీ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

**రామసముద్రం, ఆగస్టు 3 ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు అయినపుడే అది సాధ్యం అవుతుందని మాజీ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా అన్నారు. గురువారం మండలంలోని టిడిపి కార్యాకర్తలు, నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగేళ్ళ వైసిపి పాలనలో రాష్ట్ర అప్పుల ఊబిలోకి వెళ్ళిపోయిందన్నారు. చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్ దివగా అడుగులు వెయిస్తే వైసిపి ప్రభుత్వ రాష్ట్రాన్ని రుణాంధ్రప్రదేశ్‌గా మార్చివేసిందన్నారు. చంద్రబాబునాయుడు, లోకేష్ రాష్ట్రంలో చైతన్యయాత్రలు చేస్తున్నారని ఇందులో భాగంగా శుక్రవారం మదనపల్లెకు విచ్చేస్తున్న చంద్రబాబునాయుడుకు ఘనంగా స్వాగతం పలకడానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు కదలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కస్లర్ శ్రీనివాస్‌గౌడ్, రెడ్డివారి ప్రదీఫ్‌గౌడు, మాజీ జడ్పిటిసి శివశంకర్, మాజీ సర్పంచ్ క్రిష్ణంరాజు, రాజేష్, జిల్లా మైనార్టీ యువ నాయకులు ఒంటెల అల్తాప్, చెంగారెడ్డి, సలీం, టిస్టాల్ కిట్టా, బోయ రమణప్ప, నడింపల్లి, రమేష్, అశోక్, కిట్ట పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ సిఎం పర్యటన విజయవంతం

## మండల టిడిపి అధ్యక్షులు విజయకుమార్‌గౌడు

**రామసముద్రం, ఆగస్టు 3 ప్రభాతవార్త**



మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ నాయకులు చంద్రబాబు నాయు డు మదన పల్లెలో నిర్వహించే యాత్రను విజయవంతం చేయాలని మండల టిడిపి అధ్యక్షులు విజయ కుమార్‌గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదనపల్లెలో శుక్రవారం హంద్రీ-నీవా ప్రాజెక్టుకు సంబంధించి, అసంపూర్తిగా ఉన్న చిప్పిలి, గుంటివారిపల్లె సమ్మర్‌స్టోరేజ్ ట్యాంకులను చంద్ర బాబు నాయుడు పరిశీలించనున్నట్లు తెలిపారు. చంద్రబాబునాయుడు యాత్రను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలి

**కురబలకోట, ఆగస్టు 3 ప్రభాతవార్త:**



రాయలసీమలో పెండింగ్ ప్రాజెక్టుల సందర్శనకు విచ్చేస్తున్న టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు యాత్రను విజయవంతం చేయాలని రాజంపేట పార్లమెంటరీ బిసిసెల్ అధ్యక్షులు సురేంద్రయాదవ్ పార్లమెంటరీ తెలుగుయువత అధ్యక్షులు తోపుతుర్తి నవీన్‌కుమార్‌రెడ్డిలు పలుపునిచ్చారు. గురువారం అంగళ్ళులోని టిడిపి కార్యాలయంలో వారు మాట్లాడుతూ శుక్రవారం అనంతపురం జిల్లానుంచి అన్నమయ్య జిల్లాలోని మొలకలచెరువు నుంచి బురకాయలకోట, అంగళ్ళు, మదనపల్లెలోని హంద్రీ-నీవా ప్రాజెక్టుకు సంబంధించి, అసంపూర్తిగా ఉన్న చిప్పిలి, గుంటివారిపల్లె సమ్మర్‌స్టోరేజ్ ట్యాంకులను చంద్రబాబునాయుడు పరిశీలించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపికి చెందిన నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అనుబంధనాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# జగనన్న హాయాంలోని అభివృద్ధి సంక్షేమ పథకాలు

**కురబలకోట, ఆగస్టు 3 ప్రభాతవార్త:**



జగనన్న ప్రభుత్వం అన్ని వర్గా ల వారికి సంక్షేమ పథకాలు, గ్రామీ ణాభివృద్ధి చెందాయని వైకాపా నాయకులు ఎంపిపి దస్తగిరి, మండల ప్రత్యేక ఆహ్వానితులు బైసాని చంద్ర శేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం స్తానిక నాయకులతో కలసి వారు విలేకర్లతో మాట్లాడుతూ జగనన్న ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నవరత్నాల్లో భాగంగా ప్రతి ఇంటికి, ప్రతి ఒక్కరికి వివిధ సంక్షేమ పథకాలు దక్కాయన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గ్రామాల్లో కనీస సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. జగనన్న సురక్షాకార్యక్రమంలో ప్రజల వద్దకే 11రకాల సర్టిఫికెట్లను అందజేయడం జరిగిం దన్నారు. ప్రత్యేకంగా మహిళలకు పలు పథకాలను అమలు చేసి వారికి ప్రాధా న్యత కల్పించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుబ్బారెడ్డి, రాజశేఖర్, నాగరాజ, ఈశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

# మిట్స్ విద్యార్థులకు అవార్డులు

**కురబలకోట, ఆగస్టు 3 ప్రభాతవార్త:**





మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులకు ఉత్తమ అవార్డులు లభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. రాష్ట్రస్థాయి ఇండి యన్ సొసైటి ఫర్ టెక్నికల్ ఎద్యుకేషన్‌కు గానూ ఎనమల తన్వశ్రీకి బెస్టు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ స్టూడెంట్ 2020-22కు, ఎద్దుల పవిత్రకు బెస్టు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ స్టూడెంట్స్ అవార్డు లభించినట్లు తెలిపారు. వారికి ఈనెల క్రిష్ణాజిల్లాలోని గుండ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలలో 11, 12తేదీల్లో అవార్డు కార్యక్రమంలో ఈ విద్యార్థులు అవార్డును స్వీకరి స్తారని ఆయన తెలిపారు. ఈ విద్యార్థులను కరస్పాండెంట్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి, ఈడి కీర్తినాదేళ్ళ, ప్రిన్సిపాల్ అధ్యాపకులు అభినందించారు.

# కర్నాటక మద్యంతో వ్యక్తి అరెస్టు

**నిమ్మనపల్లె, ఆగస్టు 3 ప్రభాతవార్త :**



మండలంలోని కొండయ్యగారిపల్లె పంచాయితీ బుచ్చిరెడ్డిగారిపల్లె వద్ద రంగనాథ్(26) కర్నాటక మద్యం అమ్ము తుండగా 135 టెట్రాప్యాకెట్లును స్వాదీ నం చేసుకొని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ రామక్రిష్ణ గురువారం తెలిపారు.

# ముఖ్యమంత్రిగా చంద్రబాబును చూడాలి

**నిమ్మనపల్లె, ఆగస్టు 3 ప్రభాతవార్త:**

రాబోయే ఎన్నికల్లో టిడిపి అత్యధిక మెజార్టీతో గెలవాలని, రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు బాధ్యతలు చేపట్టాలని మదనపల్లె మాజీ ఎమ్మెల్యే, టిడిపి నాయకులు షాజహాన్‌బాషా అన్నారు. జనసమీకరణలో భాగంగా గురువారం తవళం, నిమ్మనపల్లె గ్రామాల్లో పర్యటించారు. ఈయన వెంట రాజన్న, రెడ్డెప్ప, శ్రీపతి, రమణ, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు సీఎస్ఎస్ఆర్‌అండ్ఎస్ఆర్ఆర్ఎంలో మెగా జాబ్ మేళా

**కమలాపురం, ఆగస్టు 3, ప్రభాతవార్త:**

నిరుద్యోగ యువతీ యువకులకు శుక్రవారం కమలాపురం సీఎస్ఎస్ఆర్ అండ్ ఎస్ఆర్ఆర్ఎంలో డిగ్రీ పీజీ కళాశాలలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ సి.వి.రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 9 గంటల నుంచి ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ మరియు ట్రైనింగ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుం దన్నారు. కార్యక్రమంలో పలు రకాలైన బహుళ జాతి కంపెనీలు పాల్గొంటున్నాయని వివిధ ప్రాంతాల, చుట్టుపక్కల గల నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పదో తరగతి, ఇంటర్, ఏదైనా డిగ్రీ, డిప్లొమో, ఐటీఐ, బీటెక్ విద్యార్హతల వారికి రూ.10వేల నుంచి రూ.30వేల వరకు జీతం ఉంటుందన్నారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో ఉద్యోగావకాశాలు కలవని పాల్గొనే అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాస్‌పోర్టు సైజు ఫొటోలతో ఆధార్ కార్డులతో రావాల్సి ఉంటుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# పంటకోత ప్రయోగాలపై జిల్లా స్థాయి శిక్షణ

**రాయచోటి ఆగస్టు 3, ప్రభాతవార్త**



అగ్రికల్చర్ స్పెషల్ కమీషనర్ ఆదేశాల మేరకు గురువారం కలెక్టర్ కార్యాలయము నందు గల స్పందన మీటింగ్ హాల్ నందు జిల్లాలోని సహాయ వ్యవసాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులకు, మండల ఉద్యాన అధికారులకు, డివిజనల్ డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్ అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ లకు పంట కొత ప్రయోగాలపై శిక్షణా కార్యక్రమము నిర్వహించడం జరిగినది. శిక్షణా కార్యక్రమం జిల్లా వ్యవసాయ అధికారి చంద్రనాయక్ మాట్లాడుతూ పంట కొత ప్రయోగాల వలన కలుగు ప్రయోజనాలను వివరించి, పంట కొత ప్రయోగాల పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని క్రింది స్థాయి సిబ్బందికి తగు సూచనలు ఇచ్చి సకాలంలో పూర్తీ చేయాలని ప్రతి రైతు భరోసా కేంద్రం (ఆర్ బి కే ) సిబ్బంది పంట కొత ప్రయోగాల రికార్డులు నిర్వహించాలని సూచించారు. జిల్లా ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టికల్ ఆఫీసర్ మాట్లాడుతూ 2023-24 సంవత్సరములో ఖరీఫ్ రబీ సీజన్‌లో వివిధ పంటలలో వ్యవసాయ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టికల్ వారు చేయ వలసిన పంట కొత ప్రయోగాల గురించి తెలియజేసినారు అనంతరం జిల్లా ఉద్యాన అధికారి రవిచంద్రబాబు మాట్లాడుతూ క్రింది స్థాయి సిబ్బంది దిగు బడి నమోదు చేయడంలో తీసుకోవలసిన జాగ్రతలు వివరించారు. డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్ అసిస్టెంట్ స్టాటిస్టికల్ పీలేరు కురబల కోట వారు పంట కొత ప్రయోగాలు ఎలాచేయాలి వాటి ప్రాముఖ్యత గురించి అవగాహన కలిపించడం జరిగినది. కార్యక్రమంలో సిపిఓ, సహాయ వ్యవసాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులకు, మండల ఉద్యాన అధికారులకు, డివి జిన ల్ డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్ అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత యోగా శిక్షణ

**రాయచోటి ఆగస్టు 3, ప్రభాతవార్త**



ప్రజలకు యోగ వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ వ్యవస్థాపకులు హరినాధ రెడ్డి అన్నారు రాయచోటి పట్టణం డైట్ కళాశాల ఆవరణంలో ఈ నెల మూడో తేదీ నుంచి రేపు నెల మూడో తేదీ వరకు ఉచిత యోగా శిక్షణా తరగతులు జరుగుతాయన్నారు ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ఆరోగ్యకరంగా ఉండాలని ఆయన కోరారు. అనంతరం దాత ఎన్.తులసీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రపంచం మొత్తం ప్రజలు ఆరోగ్యం కోసం యోగాపై ఆధార పడి ఉన్నారని ఇలాంటి పరిస్థితుల్లో రాయచోటి ప్రజలు కూడా యోగా శిక్షణ తరగతులను వినియోగించుకుని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రతిరోజు యోగ చేయడం వల్ల ఆసుపత్రులకు పోవాల్సిన అవసరం ఉండదని ఏ వయస్సు వారైనా యోగ చేయవచ్చునని తెలియజేసినారు. అనంతరం యోగ మాస్టర్ మనిరెడ్డి కాంత్ మాట్లాడుతూ మీకు ఏ సమస్యలు ఉన్న మా దృష్టికి తెస్తే పరిష్కార యోగ చేయించబడనని యోగా వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని ఇది ప్రతి ఒక్కరు తెలుసు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్ వి.నారాయణ రెడ్డి సభ్యులు,ప్రజలు పాల్గొన్నారు.

# రివిట్ సాఫ్ట్‌వేర్ మీద వారాంతపు వర్కుషాప్ నిర్వహణ

**ప్రొద్దుటూరు అర్బన్ ఆగస్టు 3, ప్రభాతవార్త**



స్థానిక వైఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల, యోగి వేమన యూనివర్సిటీ ప్రొద్దుటూరు నందు మూడవ నాల్గవ సంవత్సరము చదువుతున్న సివిల్ ఇంజ నీరింగ్ విద్యార్థులకు రివిట్ సాఫ్ట్వేర్ వారిచే వారం వర్క్‌షాపు శిక్షణ ఎపిఎస్ ఎస్డిసి ఆధ్వర్యంలో ఇస్తున్నట్లు కళాశాల ప్రధానా చార్యులు ఆచార్య నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ థీరిటికల్ విజ్ఞానము ఎంతవున్నా ప్రాక్టికల్ నాలెడ్జ్ లేకపోతే ఉద్యోగావకాశాలు సంపా దించడం కష్టతరమన్నారు. ఈ సందర్భంగా ప్లేస్మెంట్ అధికారి హరినాధరెడ్డి మాట్లాడుతూ ఇలాంటి వర్క్‌షాపులు భవిష్యత్తులో మరిన్ని నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల డీన్ ఆఫ్ ఇంజనీరింగ్ ఆచార్య కెవి రమణయ్య అధ్యాపకులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం జనసేనతోనే సాధ్యం

## డాక్టర్ మైఫోర్స్ మహేష్

**మదనపల్లెక్రైం, ఆగస్టు 3 ప్రభాతవార్త**



ప్రజా సమస్యల పరిష్కారం జనసేన పార్టీతోనే సాధ్యమౌతుందని జనసేన పార్టీ రాయలసీమ దక్షణకోస్తా సంయుక్త పార్ల మెంటరీ కమిటీ సమన్వయకర్త స్టేట్ ఫైనాన్స్ కమిటీ సభ్యులు డాక్టర్ మైఫోర్స్ మహేష్ తెలిపారు. ప్రజాసమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం అధికారుల దృష్టికి తీసుకెళ్లటానికి మహేష్ కొనసాగిస్తున్న పాదయాత్ర 99వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ మదనపల్లె నియోజకవర్గంలో 99రోజుల పాటు కొనసాగిన పాదయాత్రలో అనేక ప్రజాసమస్యలను గుర్తించి, పరిష్కారం కోసం అధికారుల దృష్టికి తీసుకెళ్లటం జరిగిందన్నారు. ముఖ్యంగా మున్సిపాలిటీలో తాము సూచించిన సమస్యల పరిష్కారంకు మున్సిపల్ అధికారులు రూ.2.89కోట్ల మంజూరు చేయటం సంతోషంగా వుందన్నారు. పవన్‌కళ్యాణ్‌ను ముఖ్యమంత్రిగా చూడాలని ప్రజలు కోరుకోవటం శుభ పరిణామం అన్నారు.రాబోవు ఎన్నికల్లో జనసేన పార్టీని గెలుపించుకోవాల్సిన బాధ్యత కార్యకర్తలపై వుందన్నారు. కార్యకర్తలు అధి నేత ఆదేశాలను శిరసావహిస్తూ పార్టీని బలోపేతం చేయాలన్నారు. పాదయాత్రకు సహకరించిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జనసేన నాయకులు మల్లికా, శోభ, రాజు, శ్రీనాథ్, పవన్, అప్పర్ పాల్గొన్నారు.

# మాతా శిశు సంరక్షణపై బాధ్యత కలిగి ఉండాలి

**లక్కిరెడ్డిపల్లె, ఆగస్టు 3, ప్రభాతవార్త:**



మాతా శిశు సంరక్షణపై బాధ్యత కలిగి ఉండాలని కేర్ క్యాంపెయిన్‌లో అసోసియేట్ లావణ్య పేర్కొన్నారు. గురువారం స్థానిక కమ్యూనిటీ ఆసుపత్రిలో మాతా శిశు సంరక్షణపై వైద్య సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో లావణ్య మాట్లాడుతూ మాతా శిశు సంరక్షణపై గ్రామీణులకు పూర్తిగా అవగాహన కల్పించాలన్నారు. బిడ్డ కడుపులో పడిన వెంటనే తీసుకోవాల్సిన జాగ్రత్తలు నెలసరి మందులు, కాన్పు అయ్యేంత వరకు ఆ బిడ్డ ఎదుగుదల గురించి తల్లికి అవగాహన కల్పించాలన్నారు. బిడ్డ ప్రసవించిన తరువాత తల్లి తీసుకోవాల్సిన జాగ్రత్తలు బిడ్డ సంరక్షణ, ఎదుగుదల గురించి తెలియజేయాలన్నారు. గర్భవతిగా ఉన్నప్పుడు తీసుకోవాల్సిన పౌష్టికాహారాలు, జాగ్రత్తల గురించి తెలిపారు. కేర్ క్యాంపెయిన్ అసోసియేట్ వాసవి మాట్లాడుతూ గర్భం దాల్చినప్పటి నుంచి కాన్పు అయ్యే వరకు ప్రతి నెల డాక్టర్లను సంప్రదించాలని బిడ్డ ఎదుగుదల గురించి ప్రతి ప్రతి నెలా పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ నీలోఫర్ బేగం, డాక్టర్లు భరత్ కుమార్, హెడ్ నర్సులు, నర్సులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 5న జిల్లా స్థాయి షూటింగ్ బాల్ ఎంపికలు

**ప్రొద్దుటూరు ఆగస్టు 3, ప్రభాతవార్త**



ప్రొద్దుటూరు అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ నందు ఈనెల 5వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు జిల్లాస్థాయి జూనియర్స్ బాలబాలికల షూటింగ్ బాల్ ఎంపికలు జరుగుతాయని షూటింగ్ బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ తెలిపారు. ఈ ఎంపికల్లో పాల్గొనదలచిన వారు 01-04-2004వ సంవత్సరం తర్వాత జన్మించిన వారు మాత్రమే అర్హులని తెలిపారు. ఇక్కడ ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీల నందు పాల్గొంటారన్నారు. వివరములకు 63036 66026 నెంబర్ కు ఫోన్ ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు.

# పేదల కాలనీలకు మౌలిక వసతులు కల్పించండి : సిపిఐ

**మైదుకూరు ఆగస్టు 3, ప్రభాతవార్త**



మైదుకూరు మున్సిపాలిటీ కార్యాలయం దగ్గర భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి పి. శ్రీరాములు ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి ఏ.వి.శివరామ్ మాట్లాడుతూ సంక్షేమమే తప్ప అభివృద్ధి వైపు చూడని అధికారులు, పాలకులు మా కాలనీలలో కూడా మౌలిక వసతులు కల్పించాలని కోరారు. పేదల కాలనీలకు మౌలిక వసతులలు కల్పించడంలో విఫలమయ్యారని అన్నారు. గత 25 సంవత్సరాల క్రిందట ఏర్పడిన పేదల కాలనీలైన వీణ విజయరామరాజు కాలనీ, చెంచు కాలనీ, వెంకటసుబ్బయ్య కాలనీ, దస్తగిరి పేట, సాయినాథ పురం లాంటి కాలనీలకు ఎలాంటి మౌలిక వసతులు కల్పించలేదని, పలు మార్లు విజ్ఞప్తులు చేసినా స్పందించలేదని, రెండు మూడు సంవత్సరాల కిందట ఏర్పడిన ధనవంతుల కాలనీలకు రోడ్లు, డ్రైనేజీ లను మంజూరు చేసిందని దీనిని బట్టి పాలకులు, అధికారులు పేదల కాలనీలకు మౌలిక వసతులు కల్పించకుండా పెద్దల కాలనీలకు మాత్రమే అన్ని వసతులు కల్పించడం చూస్తుంటే పేదల కాలనీ ప్రజల ఓట్ల కోసమే పాలకులు చూడడం బాధాకర మని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యవర్గ సభ్యులు పి.భాస్కర్, బి.వి. శ్రీనివాసులు, బి.పీరయ్య, లక్ష్మయ్య, బాబు, ఓబులేసు, భరత్, దానం, సుబ్బమ్మ, లక్ష్మమ్మ, కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**ఖాజీపేట ఆగస్టు 3, ప్రభాతవార్త**



గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా వరుసగా రెండో రోజు చెర్లోపల్లి, సిద్ధాంతిపురం, బుడ్డాయపల్లి గ్రామాల్లో మైదుకూరు నియో జకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ శెట్టిపల్లి నాగిరెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టర్ దుగ్గిరెడ్డి గంగాధర్ రెడ్డి లతో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటిం టికి తిరుగుతూ సంక్షేమ పథకాలని వివరిస్తూ సమస్యలను గుర్తిస్తూ వెంటనే సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి ఆదేశాలిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా రఘురామిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడొచ్చినా తెలుగు దేశం పార్టీని భూస్థాపితం చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్య క్రమంలో మైదుకూరు వైకాపా ఇన్చార్జ్ శెట్టిపల్లి నాగిరెడ్డి, ఏపీఐఐసి డైరెక్టర్ దుగ్గిరెడ్డి గంగాధర్ రెడ్డి, ఖాజీపేట ఎంపీపీ అబూబకర్ సిద్ధిఖ్, వైస్ ఎంపీపీ చంద్రభాస్కర్ రెడ్డి, ఖాజీపేట సర్పంచుల సంఘం అధ్యక్షులు పైడేల శివరామి రెడ్డి, సచివాలయాల కన్వీనర్ గోపాల్ రెడ్డి, సర్పంచులు యన్నం రాణేమ్మ, గోపిరెడ్డి పెద్దిరెడ్డి, దుగ్గిరెడ్డి కొండారెడ్డి, డీలర్లు కనపర్తి సుబ్బారెడ్డి, సుంకేసుల పెద్ది సుబ్బారెడ్డి, వైకాపా కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# సమస్యలు లేకుండా అభివృద్ధిపై దృష్టి పెట్టాలి

**రామాపురం ఆగస్టు 03, ప్రభాతవార్త**



సమస్యలు లేకుండా అభివృద్ధిపై దృష్టి పెట్టాలని మండల ఉపాధ్యక్షుడు రవి శంకర్ రెడ్డి వైసిపి మండల పార్టీ కన్వీనర్ గడికోట జనార్ధన్‌రెడ్డి అధికారు లకు సూచించారు. స్థానిక మండల పరిషత్ సభా భవనంలో గురువారం మండల సర్వసభ్య సమావేశంలో మండల ఉపాధ్యక్షుడు రవిశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. గ్రామాలలో ప్రధానంగా త్రాగు నీరు, విద్యుత్తు, విద్యా, వైద్యం, ఉపాధి, పశుసంవర్ధక శాఖ, తదితర శాఖలపై ఆయన మాట్లాడారు గ్రామాలలో త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని ఆర్డబ్ల్యూ ఎఫ్ అధికారులకు చూపించారు. సచివాలయ ఉద్యోగులు ప్రజాప్రతి నిధులకు సహకరించాలన్నారు. మండల సర్వసభ సమావేశానికి హాజరుకాని అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు ఎంపీడీవోకు సూచించారు. ఈ కార్య క్రమంలో ఎంపీడీవో హైదర్ వల్లి, ఇంచార్జ్ తహసిల్దార్ అరవింద్ కిషోర్, మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వనాథరెడ్డి, జడ్పిటిసి మాసన వెంకటరమణ, సర్పంచ్ సంఘం అధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి, సూరం వెంకసుబ్బారెడ్డి, మండ ల శాఖ అధికారులు, గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# బద్వేలులో సంఘీభావ శాంతియుత ర్యాలీ

**బద్వేలు అర్బన్ ఆగస్టు 03, ప్రభాతవార్త**



మణిపూర్ లొ జరుగుతున్న దారుణ ఘటనలను ఖండిస్తూ పీస్ కమిటి ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో హిందు ముస్లిం క్రిస్టియన్‌లు ర్యాలీ నిర్వహించారు. ఇందులోభాగంగా సిద్దవటం రోడ్ లోని సిఎస్ఐ చర్చి నుంచి పట్టణంలోని ప్రధాన రహదారుల్లో ర్యాలీ నిర్వహించి, నాలుగు రోడ్ల కూడలిలో మానవహారం ఏర్పాటు చేశారు. అనంతరం బద్వేలు ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చర్చి ఫాదర్స్ రెవ నందం ఐజాక్, రెవ ఎంఎఫ్ఎస్ ఆనందకుమార్ విజయ రావు బ్రదర్స్ మో జెస్, రేవడి ,శామ్యూల్ రెవ వి. భాస్కర్ బ్రదర్స్ శామ్యూల్ తోపాటు పలువురు వక్తలు మాట్లాడుతు భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారత దేశంలో మత హింస చోటు చేసుకోవడం దారుణమన్నారు. మణిపూర్‌లొ జరుగుతున్న దారుణాలను అడ్డు కోలేకపోయిన ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని రాష్ట్రపతి రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిస్టు పార్టీ నాయకులు చంద్రశేఖర్, వీరశేఖర్, బా లు, వెంకటసుబ్బయ్యతో పాటు భారీ పెద్ద ఎత్తున హిందు ముస్లిం క్రిస్టియన్, బిసి నాయకులు ఆవాజ్ నాయకులు చాంద్ బాషా, ఎస్ ఎ సత్తార్, అల్లా ప్రకా ష్ సరిటాల మౌలాలి, సయ్యద్ బాబు తదితర ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఉద్యోగికి కంప్యూటర్ నైపుణ్యత తప్పనిసరి

## వైవీయూ ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్

**వైవీయూ ఆగస్టు 03, ప్రభాతవార్త**



విశ్వవిద్యాలయంలో పనిచేసే బోధనేతర సిబ్బందిలో ప్రతి ఒక్కరూ కంప్యూటర్ నైపుణ్యతను కలిగి ఉండేలా తయా రవ్వాలని సూచించారు. గురువారం వైవియూలోని బోధనేతర సిబ్బందికి కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నా లజీ ఆధ్వర్యంలో ఏపీజే అబ్దుల్ కలాం సెంట్రల్ లైబ్రరీలో "కంప్యూటర్ ప్రొఫిషియన్సీ స్కిల్ " పైనెల రోజుల శిక్షణ కార్యక్రమాన్ని విశ్వవిద్యాలయ ఉప కులపతి ఆచార్య చింతా సుధాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప కులపతి మాట్లాడుతూ కంప్యూటర్ నైపుణ్యత లేకపోతే విధులు బాధ్యతలు వేగంగా నిర్వర్తించలేమని చెప్పారు. ఆధునిక సమాజానికి అనుగుణంగా కం ప్యూటర్ జ్ఞానమే కాదు నైపుణ్యతను కూడా పొందాలన్నారు. కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగాధిపతి డాక్టర్ రెడ్డయ్య, స్కిల్ డెవలప్మెంట్ కన్వీనర్ డాక్టర్ కె. శ్రీనివాసరావు, అధ్యాపకులు డా. కె.హనుమంతు నాయక్,పి. క్రిష్ణయ్య పాల్గొన్నారు.

# విద్యార్థుల హాజరు శాతం పెంచాలి

## విద్యాధికారి - 1 పిల్లి నాగరాజు

**గాలివీడు ఆగస్టు 3, ప్రభాతవార్త**



గ్రామీణ ప్రాంత ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పెంచాలని మండల విద్యాధికారి-1 పిల్లి నాగరాజు పేర్కొన్నారు. గురువారం మండలంలోని కొత్తబండివాండ్ల పల్లి, నూలివీడు, బోరెడ్డిగారిపల్లె, ఈడిగపల్లి, సుగలితాండ, రెడ్డివారిపల్లె, తూముకుంట,ఎగువమూల ప్రభుత్వ పాఠశాలల్లో తనిఖీ నిర్వహించారు.అనంతరం విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజనం నాణ్యతపై ఆరా తీశారు. విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి,రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు గైర్హాజరీని అరికట్టాలని,పాఠశాల ప్రాంగణం పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు.

# అభివృద్ధి పనులపై సమీక్ష



**దువ్వూరు, ఆగస్టు 3, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని వివిధ శాఖల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై మండల ప్రత్యేక అధికారి ఓబులేసు నందన్ సమీక్ష నిర్వహించారు. ఇందులో ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి, తహసీల్దార్ రమాకుమారీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సచివాలయాలు, వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్‌లను సెప్టెంబరు 15లోగా పూర్తి చేయాలన్నారు. మండలంలో నాడు-నేడు పనులను కూడా త్వరగా పూర్తి చేసేలా సిబ్బంది కృషి చేయాలన్నారు. గృహ నిర్మాణాలపై సమీక్ష నిర్వహించారు. సచివాలయాల వారీగా ఎన్ని గృహాలు పూర్తి అయ్యాయని తెలుసుకొని ప్రతి వారం పురోగతి కల్పించాలన్నారు. ఎప్పటికప్పుడు లబ్ధిదారులకు బిల్లులు చెల్లించాలన్నారు. ఈ సమావేశంలో ఈవోపీఆర్డీ శివప్రసాద్, ఎంఈవో భాస్కర్, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి చిరునామా జడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి



**వేంపల్లె, ఆగస్టు 3, ప్రభాతవార్త :**

వేంపల్లె జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి అభివృద్ధికి చిరునామా అని వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం కొనియాడారు. గురువారం వేంపల్లెలోని సాయిరజిత గ్యాస్ ఏజన్సీలో డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం ఆధ్వర్యంలో శాలువా కప్పి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కళాశాల అభివృద్ధికి విశేష కృషి చేస్తూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కలలను సాకారం చేసేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నట్లు కొనియాడారు. ఇటీవల కాలంలో ఆడిటోరియం ఏర్పాటుకు ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి దృష్టికి జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి తీసుకువెళ్లగా అందుకు స్పందించిన ఎంపీ వెంటనే ఆడిటోరియం నిర్మాణం కోసం ప్రభుత్వం ద్వారా రూ.10కోట్లు నిధులు మంజూరు చేశారన్నారు. అందుకు కృషి చేసిన జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి సేవలు అభినందనీయమని వారు తెలిపారు. దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రివైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కలలకు సాకారంగా ఎంపీ అవినాష్‌రెడ్డి సూచనలకు నిదర్శనంగా జడ్పీటీసీ సభ్యుడు ఎం.రవికుమార్‌రెడ్డి వేంపల్లె మండలాభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ యోగాంజనేయులు, వైస్ ప్రిన్సిపల్ నాగేంద్ర, పీఆర్వో బాలనారాయణ, అధ్యాపకులు మాధవరావు, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు పర్యటనతో అపవిత్రమైన ప్రాంతాలు పసుపునీటితో శుద్ధి



**పులివెందుల రూరల్, ఆగస్టు 3, ప్రభాతవార్త :**

జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల సందర్శనలో భాగంగా బుధవారం పులివెందులలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటించిన ప్రాంతాలు అపవిత్రం అయ్యాయని, వాటిని పసుపునీటితో శుద్ధి చేసే కార్యక్రమాలను గురువారం వైకాపా నేతలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో అభూత కల్పనలతో 14ఏళ్లు పరిపాలన సాగించి 650 మోసపూరిత వాగ్దానాలతో రాష్ట్ర ప్రజలను వంచించిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజా సంక్షేమాన్ని, అభివృద్ధిని సమయపాలనలో నిర్వహిస్తూ పేద ప్రజల పాలిట పెన్నిధిగా కొనియాడుతున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆర్థిక పరిస్థితులు అనుకూలించనప్పటికీ మేనిఫెస్టోను ఒక పవిత్ర అంశంగా భావిస్తూ వాటిని అమలు పరిచేందుకు ఎంతో కృత నిశ్చయంతో పనిచేయడం జరుగుతుందన్నారు. గండికోట నిర్వాసితులకు పరిహారం అందించడంలోను, నీటిని తరలించి కడప, అనంతపురం జిల్లాలను సస్యశ్యామలం చేయడంలో వైకాపా ప్రభుత్వమే కీలకపాత్ర వహించిందన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై చంద్రబాబు చేసిన ఆరోపణలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, మార్కెట్ కమిటి ఛైర్మన్ చిన్నప్ప, సివిల్ సప్లైస్ డైరెక్టరు గంగాధరరెడ్డి, రెండో వైస్‌ఛైర్మన్ హాఫీజ్, కౌన్సిలర్లు కోడిరమణ, కిషోర్, పురుషోత్తం, డేనియల్, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విఆర్‌కు హెడ్‌కానిస్టేబుల్

**పుల్లంపేట, ఆగస్టు 3 ప్రభాతవార్త**



పుల్లంపేట మండలం పోలీసుస్టేషన్‌లో పనిచేస్తున్న హెడ్‌కానిస్టేబుల్ సుధాకర్‌రాజును జిల్లా ఎస్‌పి గంగాధర్ విఆర్‌కు పంపినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. మంగళవారం రాత్రి మండలంలోని శ్రీరాములుపేటలో మద్యం మత్తులో కొందరిపై విచక్షణారహితంగా చితకబాదడంతో ఆ గ్రామానికి చెందినవారు అంతా పుల్లంపేట పోలీసుస్టేషన్ వద్దకు రావడం, ఈ విషయం బుధవారం అందరికి తెలిసిపోవడంతో బుధవారం రాజంపేట రూరల్ సిఐ విచారణ నిర్వహించారు. విచారణ అనంతరం బుధవారం రాత్రి 10 గంటల సమయంలో జిల్లా కేంద్రం నుంచి విఆర్ ఆర్ఐ దగ్గర రిపోర్టు చేసుకోవాలంటూ రాజుకు ఉత్తర్వులు అందడం జరిగిందని పోలీసు వర్గాలు వివరించాయి. దాంతో హెడ్‌కానిస్టేబుల్ రాజు విఆర్‌కు వెళ్లినట్లు అయ్యింది. విఆర్‌కు వెళ్లిపోయినట్లు తెలిపారు.

# అన్నం పరబ్రహ్మస్వరూపం

**బద్వేల్ అర్బన్, ఆగస్టు 3 ప్రభాతవార్త**



అన్నం పరబ్రహ్మ స్వరూపమని గుప్తా ఫౌండేషన్ డైరెక్టర్ కొలపర్తి జీవన్ కుమార్ అన్నారు, గురువారం ఆర్య వైశ్య వర్తక సంఘం మాజీ అధ్యక్షులు కీర్తిశేషులు కొలపర్తి సూర్యనారాయణ గుప్త ద్వితీయ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు జీవన్ కుమార్ కుటుంబ సభ్యుల చేతుల మీదుగా తెలుగు గంగ కాలనీలోని అనాధ వృద్ధులకు రుచికరమైన భోజనం స్వీట్లు పండ్ల రకాలు తినుబండారాలను వారి చేతులమీదుగా వితరణ చేశారు అనంతరం ఆర్యవైశ్య వర్తక సంఘం మాజీ అధ్యక్షులు కీర్తిశేషులు కొలపర్తి సూర్యనారాయణ గుప్త చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు, అనంతరం జీవన్ కుమార్ గుప్త మాట్లాడుతూ ఆసరా కోల్పోయిన అనాధ వృద్ధులకు తమ వంతు సహాయ సహకారాలు ఎప్పటికీ అందజేస్తామన్నారు, ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు పిడతల రవికుమార్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

# మామిడిలో మేలైన యాజమాన్య పద్ధతులను రైతులు అవలంభించాలి

పంజం సుకుమార్‌రెడ్డి




**రైల్వేకోడూరు రూరల్, ఆగస్టు 3 ప్రభాతవార్త**

రైతు ఉత్పత్తిదారుల సంఘాలతో అధిక లాభాలు మెండుగా ఉన్నాయని అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని శెట్టిగుంట రైతుభరోసా కేంద్రంలో ఉద్యాన శాఖ, వ్యవసాయశాఖ, ఆర్‌బికె కేంద్రాల్లో పనిచేస్తున్న సంబంధిత సిబ్బందితో ఆయన ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు ఉత్పత్తిదారుల సంఘాలతో మమేకమై అధిక లాభాలున్న పంటలను తీసుకోవాలని పేర్కొన్నారు. ముఖ్యంగా శెట్టిగుంట గ్రామంలో రైతులకు మామిడిలో మేలైన యాజమాన్య పద్ధతులపైన కలికిరికి చెందిన కెవికె వారు శిక్షణ కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పంజం సుకుమార్‌రెడ్డి పలు సూచనలను, సలహాలను పాల్గొన్నవారికి సూచించారు. రైతులు సంఘటితంగా ఏర్పడి రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ఏర్పాటు చేసుకోవచ్చునని సూచించారు. రైతులే యజమానిగా వాటాదారులుగా ఉంటే ఈ సంఘాల్లో రైతుల ఆదాయం రెట్టింపు అవుతుందని ఆయన పేర్కొన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఎఫ్‌పిఒల ద్వారా వ్యవసాయానికి కావాల్సిన పనిముట్లు, పరికరాలు, ఎరువులు, విత్తనాలు, మందులు తెచ్చుకుంటే ఆర్థికభారం చాలావరకు తగ్గుతుందని అన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించేవిధంగా చూస్తామని, పండించిన పంటలను నిల్వ చేసేందుకు స్టోరేజి గోడౌన్‌లు ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతులను రాజులుగా చేయాలనే ఉద్దేశ్యంతో రైతుభరోసా కేంద్రాల ద్వారా సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యం, నాణ్యమైన ఉత్పత్తులు, మార్కెట్ సదుపాయాల కల్పన వంటి సమస్యలను పరిష్కరించడం ద్వారా రైతులు ఉత్పాదక సంఘాల ద్వారా ఎగుమతుల్లో ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని అన్నారు. మామిడి, అరటి, బొప్పాయ తదితర పంటలు ఎక్కువ సాగుచేసే రైతులు విలువ ఆధారిత ఉత్పత్తుల పరిశ్రమలు నెలకొల్పడం ద్వారా రైతులకు లాభదాయకంగా ఉంటుందని అన్నారు. అనంతరాజుపేట వైఎస్ఆర్ ఉద్యాన పరిశోధన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త శ్రీధర్ మాట్లాడుతూ మామిడిలో ఎరువుల యాజమాన్యం, కొమ్మ కత్తిరింపులు, పునరుద్దీకరణ గురించి రైతులకు వివరించారు. మామిడిలో తేనెమంచు, పండుఈగ, పిండినల్లి, పురుగు, కాయతొలుచు పురుగు వంటి సమగ్ర యాజమాన్య పద్ధతులపై వివరించారు. కార్యక్రమంలో పెట్లూరు సిఆర్ఎస్ సీనియర్ శాస్త్రవేత్త రాజశేఖరం, కీటక శాస్త్రవేత్త నిపుణులు, పీరూసాహెబ్, డాక్టర్ శ్రీనివాసులు, జడ్‌పిటిసి రత్తమ్మ, సర్పంచ్ చంద్రశేఖర్, ఎంపిటిసి షఫీ, విహెచ్ఎ శిరీషా, సంబంధిత రైతులు పాల్గొన్నారు.

# జగనన్న పౌష్టికాహారం వితరణ కార్యక్రమం



**నందలూరు, ఆగస్టు 3 ప్రభాతవార్త**

నందలూరు మండలం నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామ పంచాయతి పరిధిలోని భగత్‌సింగ్‌కాలనీలో గురువారం జగనన్న పౌష్టికాహారం వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథులుగా మండల కోఆప్షన్ సభ్యులు కరిముల్లాఖాన్(కలీమ్) జెసిఎస్ సచివాలయ కన్వీనర్ మహ్మద్‌రఫీ, మండల వైఎస్ఆర్‌సిపి కార్యదర్శి షారుక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలీం మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పౌష్టికాహార వితరణ కార్యక్రమం గర్భవతులకు, బాలింతలకు, చిన్నపిల్లలను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దు భవిష్యత్తు తరాలకు బాసటగా నిలిచిందని, ఈ మినీ అంగన్వాడి కేంద్రాన్ని ఏర్పాటుకు కృషి చేసిన శాసనసభ్యులు మేడా మల్లికార్జునరెడ్డి, మినీ అంగన్వాడి కేంద్రాన్ని మెయిన్ అంగన్వాడి కేంద్రంగా తీర్చిదిద్దుటకు కృషి చేస్తున్న మండల పరిషత్ అధ్యక్షులు మేడా విజయభాస్కర్‌రెడ్డికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. అంగన్వాడి యొక్క రాకపోకలకు మార్గం సరిగా లేదని, పక్కా రోడ్డు నిర్మాణానికి కృషి చేయాలని లబ్ధిదారులు అడుగ్గా, గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రోడ్డు మంజూరైందని, త్వరలో గ్రామ పంచాయతి పరిధిలో రోడ్డు నిర్మాణం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, అంగన్వాడి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమాభివృద్ధే ధ్యేయంగా వైకాపా పాలన



**వేంపల్లె, ఆగస్టు 3, ప్రభాతవార్త :**

రాష్ట్రంలో సంక్షేమాభివృద్ధే ధ్యేయంగా వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం పాలన సాగిస్తోందని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. గురువారం ఆర్టీసీ ఛైర్మన్ దుగ్గాయపల్లె మల్లికార్జునరెడ్డి, జడ్పీఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డితో కలిసి సుమారు రూ.3.02కోట్ల వ్యయంతో వేంపల్లెలో ఆర్టీసీ బస్టాండు ఆధునికీకరణ కోసం భూమిపూజ, శంకుస్థాపన కార్యక్రమాలు చేశారు. ఈ సందర్భంగా బస్టాండు ప్లాన్‌ను అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. గత 4 తరాల నుండి బస్టాండు నుండి గౌరీనగర్ వీధిలోకి దారి ఉందని, నూతన బస్టాండు పునర్నిర్మాణం చేపడితే ఆ రస్తాను యథావిధిగా ఉంచాలని గ్రామస్థులు ఎంపీని కోరారు. ప్రజలు కోరుకున్న విధంగానే బస్టాండు నిర్మాణ పనులు చేపట్టాలని అధికారులకు సూఇంచారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి, మండల కన్వీనరు, ఏపీఐఐసీ డైరెక్టరు చంద్ర ఓబుళరెడ్డి, సర్పంచి శ్రీనివాసులు, ఎంపీపీ లక్ష్మిగాయత్రి, సివిల్ సప్లైస్ డైరెక్టరు షబ్బీర్‌వలి, ఆర్టీసీ ఈడీ వెంకటేశ్వరరావు, డీఎం రామక్రిష్ణ, పంచాయతీ ఈవో సుబ్బారెడ్డి, ఆలయ ఛైర్మన్ కురాకుల వెంకటేష్, మండల యువజన కన్వీనరు రవిశంకర్‌గౌడ్, సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

# బాధితురాలికి నగదు అప్పగింత

**ప్రొద్దుటూరు క్రైం, ఆగస్టు 3, ప్రభాతవార్త:**



ప్రొద్దుటూరు మండలం తాళ్లమాపురం గ్రామానికి చెందిన మహిళ గురువారం కెనరా బ్యాంకులో రూ.50 వేలు నగదు మరిచిపోయి వెళ్లారు. గుర్తించిన మహిళ బ్యాంకుకు వచ్చి చూడగా నగదు కనిపించలేదు. దీంతో బాధిత మహిళ 2వ పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు బ్యాంక్ అధికారుల ద్వారా సీసీ కెమెరాలను పరిశీలించి రూ.50వేలు నగదును బాధిత మహిళకు అప్పగించారు. దీంతో మహిళ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

# సంక్షేమ పథకాలను అందిస్తున్న సిఎం

– ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



**చిన్నమండెం, ఆగస్టు 03ప్రభాతవార్త:**

మండలంలోని చాకిబండ గ్రామంలో జడ్పీ మాజీ వైస్ ఛైర్మెన్ దేవనాథరెడ్డి కలిసి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాల రారాజు సిఎం జగన్ మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మండల చాకిబండ గ్రామంలోని దేవరవాండ్లపల్లె, చాకిబండ కస్పా, కస్పా హరిజనవాడలలో శ్రీకాంత్‌రెడ్డి ప్రగతి గడపకు వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ, ప్రజా సమస్యలు తెలుసుకుంటూ, ఆప్యాయంగా ప్రజలను పలకరించారు. అర్హత ఉండి ఇంకా ఏమైనా ప్రభుత్వ పథకాలు అందకపోతే తన దృష్టికి తీసుకురావాలని, అర్హులకు సకాలంలో సంక్షేమ పథకాలు అందించే బాధ్యత తనదేనని భరోసా కల్పించారు. వల్లూరు శ్రీరాములు తమకు వైఎస్సార్ చేయూత ఆసరా, డ్వాక్రా 0 వడ్డీ, రైతులు '0' వడ్డీ తదితర పథకాలు అందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఏజాస్ అలీఖాన్, ఎంపిటిసి శ్రీరాములు, మాజీ ఎంపిటిసి వెంకట్రామిరెడ్డి, వైసిపి నాయకులు మహమ్మద్, చిన్నమండెం సర్పంచ్ నజీర్ అహమ్మద్, షరీఫ్, జయరామిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, పాపిరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, బ్రహ్మానందం రెడ్డి, శ్రీను, సత్యం, చంద్ర, సలాం, బుడ్డా శ్రీను, జహీర్ అలీఖాన్, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటరీలు పాల్గొన్నారు.

# విజయవంతంగా మహాశక్తి కార్యక్రమం పూర్తి



**పోరుమామిళ్ళ రూరల్, ఆగస్టు 03ప్రభాతవార్త:**

పోరుమామిళ్ళ మండలం టేకూరుపేట పంచాయతీ పరిధిలో మహాశక్తి కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బద్వేల్ కోఆర్డినేటర్ విజయమ్మ, యువ నాయకులు రితీష్‌రెడ్డి హాజరై ప్రజలతో శివాలయం టెంపుల్ దర్శించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యక్రమం ఉద్దేశానుసారం టిడిపి మొదలుపెట్టిన మినీ మేనిఫెస్టోను ప్రజలకు తెలియపరచడంతో పాటు ఈ ఊరి ప్రాంతంలో ఉన్న ప్రజల సమస్యలను తెలుసుకొని అధికారుల దృష్టికి తెచ్చామని ప్రజలకు భరోసా ఇచ్చారు.కార్యక్రమానికి ఝూనీస్, లక్ష్మీదేవి, ఆదిలక్ష్మీ, హబీబునిసా, పోరుమామిళ్ళ మండల పార్టీ ప్రెసిడెంట్ భైరవ ప్రసాద్, క్లస్టర్ తదితరులు పాల్గొన్నారు.

# చుక్కల భూముల పరిష్కారం వారంలో పూర్తి చేయాలి : ఎమ్మెల్యే

**చాపాడు ఆగస్టు 3, ప్రభాతవార్త**



చుక్కల భూముల రైతుల సమస్యలను వారంలోపు పరిష్కరించాలని ఎమ్మెల్యే ఎస్ రఘురామిరెడ్డి. రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక మండల పరిషత్ సభా భవనం నందు మండల అధ్యక్షులు లక్ష్మయ్య అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా చుక్కల భూముల పరిష్కరించుటలో మండలం వెనుకబడి ఉన్నదనిరెవిన్యూ అధికారులు చొరవ తీసుకొని పరిష్కరించాలని ఆదేశించారు. సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ కార్యాలయానికి వచ్చే రైతులనుఇబ్బంది పెట్టకుండా, సమస్యను పరిష్కరించకుండా కాలయాపన చేయకూడదనికోరారు.ఆన్లైన్, మ్యుటేషన్ చేయడంలో తహసిల్దార అలసత్వం పైఫిర్యాదులు అందుతున్నాయని జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మండ లంలోని పెండింగ్లో ఉన్న గ్రామ సచివాలయాల భవన సముదాయాలను ఈనెల చివరికల్లా పూర్తి చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు, ఇండ్ల నుండి వచ్చే మురుగు నీటినిడ్రైనేజీ కాలవలకు వదలకుండా, సోక్ పిట్లను ఏర్పాటు చేసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరు భరత్ కుమార్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీధర్ నాయుడు, తహసిల్దార్ సుభాని, ఈఓపి ఆర్‌డి, రాధాకృష్ణ వేణి ,మండల విద్యాశాఖ అధికారి రవిశంకర్, మండల స్థాయి అధికా రులు వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# నష్టపరిహారం చెల్లింపు ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలి

జెసి పర్మాన్ అహ్మద్‌ఖాన్

**రాజంపేట అర్బన్, ఆగస్టు 3 ప్రభాతవార్త**

కడప – రేణిగుంట జాతీయ రహదారి నిర్మాణం పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని, దీనివల్ల ఇంకా పెండింగ్‌లో ఉన్న నష్టపరిహారం సొమ్మును సంబంధిత బాధితులకు వెంటనే అందజేయాలని జాయింట్ కలెక్టర్ పర్మాన్‌అహ్మద్‌ఖాన్ ఆదేశించారు. గురువారం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో రాజంపేట, నందలూరు, పుల్లంపేట, ఓబులవారిపల్లె, రైల్వేకోడూరు తహశిల్దారులతో జెసి సమావేశాన్ని నిర్వహించారు. జాతీయ రహదారి భూసేకరణ వ్యవహారంలో ఏయే మండలాల్లో ఎంతమందికి నష్టపరిహారం పెండింగ్ ఉందని రికార్డులను పరిశీలించారు. మండలాల వారిగా చర్చించారు. డాక్యుమెంట్లు పూర్తిగా ఇవ్వని వారితో మాట్లాడి త్వరగా సమస్య పరిష్కరించాలన్నారు. సహకరించకుంటే సంబంధిత పరిహారాన్ని కోర్టులో డిపాజిట్ చేయాలని ఆదేశించారు. జాతీయ రహదారి పనులు టెండర్‌లో దక్కించుకున్న సంస్థ పనులు మొదలు పెట్టేందుకు ఎన్‌హెచ్‌ఎ అధికారులపై ఒత్తిడి పెంచుతుందని, దీనిని దృష్టిలో ఉంచుకుని త్వరగా భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయాలని దేశించారు. సమావేశంలో ఆర్‌డిఒ జి.రామక్రిష్ణారెడ్డి, తహశిల్దారులు ఎంవి సుబ్రమణ్యంరెడ్డి, నరసింహకుమార్, రామ్మోహన్ పాల్గొన్నారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి

రాయచోటి రూపురేఖలు మారుస్తా
మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి



**రాయచోటి, ఆగస్టు 3 ప్రభాతవార్త :**

రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో రాయచోటి నియోజకవర్గం ప్రజలు తెలుగుదేశం పార్టీని గెలిపించండి రాయచోటి రూపు రేఖలు మారుస్తానని మాజీ ఎమ్మెల్యే ఆర్. రమేష్ కుమార్ రెడ్డి ఓటర్లను కోరారు. రాయచోటి పట్టణం కొత్తపేట కె రామాపురం వార్డుల్లో గురువారం రాష్ట్ర భవిష్యత్తుకు చంద్రబాబు గ్యారెంటీ రాష్ట్రానికి ఇదేమి కర్మ రచ్చబండ కార్యక్రమాలు తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి జోరుగా నిర్వహించారు రాయచోటి పట్టణంలో ఇంటర్నల్ రోడ్లన్నీ పగిలి పోయి భారీగా గుంతలు ఏర్పడడం రాకపోకలకు తీవ్ర అవరోధం ఏర్పడుతుందని రమేష్ కుమార్ రెడ్డి అన్నారు వైసీపీ ప్రభుత్వం కనీసం రోడ్లకు ఉన్న గుంతలు పూడ్చడం కూడా చేయలేదని డ్రైనేజీలు పూడి పోయి మురుగు నీరు సక్రమంగా వెళ్ళక దుర్వాసన వెదజల్లుతున్నాయని మున్సిపాలిటీ ఆదాయం ఉన్న ప్రజలకు కనీసం మౌలిక వసతులు కల్పించడంలో విఫలమవుతున్నట్లు రమేష్ కుమార్ రెడ్డి ఆరోపించారు ఏ వీధికి వెళ్ళినా ఇవే సమస్యలు అధికంగా ఉన్నాయని వెలిగల్లు నీళ్లు కూడా సక్రమంగా ప్రజలకు అందడం లేదని తమ దృష్టికి ప్రజలు తీసుకొచ్చినట్లు రమేష్ కుమార్ రెడ్డి చెప్పారు చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన తొలి విడత ఎన్నికల మేనిఫెస్టో రాష్ట్ర ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ముఖ్యంగా మహిళలను దృష్టిలో పెట్టుకొని వారికి పెద్దపీట వేశారని రమేష్ కుమార్ రెడ్డి మహిళలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయచోటి నియోజకవర్గం పరిశీలకులు ఇందిరెడ్డి శివారెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా. పట్టణ అధ్యక్షులు బోనమల ఖాదరవల్లి రూరల్ అధ్యక్షులు మురికి నాటి వెంకటసుబ్బారెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ బోనమల జాఫర్ వలి ఆతావుల్లా తెలుగు యువత పట్టణ అధ్యక్షులు ఇనాముల్లా మాజీ కౌన్సిలర్ మహబూబ్ బాషా పట్టణ ఉపాధ్యక్షులు రెహ్మాన్ జగదీష్ కొట్టే చలపతి ఇలియాస్ మాసాపేట జావిద్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టపగలు మదనపల్లెలో మహిళా అధ్యాపకురాలు దారుణహత్య

**మదనపల్లెక్రైం, ఆగస్టు 3 ప్రభాతవార్త :**

మదనపల్లె పట్టణంలోని ఓ ప్రైవేటు కళాశాలలో అధ్యాపకురాలు దారుణహత్యకు గురైన సంఘటన గురువారం సాయంత్ర జరిగింది. ద్విచక్రవాహనంలో వచ్చిన దుండగలు కత్తితో మహిళ గొంతుకోసి, వాహనం, కత్తిని సంఘటనా స్థలంలోనే పడేసి పరార్ అయ్యారు. బాధితుల కథనం మేరకు వివరాలిలా వున్నాయి. పట్టణశివారులోని వైఎస్ఆర్ కాలనీకి చెందిన ఖదీర్‌అహ్మద్ మొదటి భార్య రుక్సానా (29) మదనపల్లె పట్టణంలోని ఓ ప్రైవేటు కళాశాలలో అధ్యాపకురాలుగా పనిచేస్తోంది. గురువారం సాయంత్రం కళాశాలలో విధులు ముగించుకుని ద్విచక్రవాహనంలో ఇంటికి వెళ్లుతుండగా ప్రశాంత్‌నగర్ సమీపంలో ద్విచక్రవాహనంలో వచ్చిన గుర్తుతెలియని దుండగులు కత్తితో పొడిచి హత్య చేశారు. అనంతరం దుండగులు వాహనంను, కత్తిని అక్కడే పడేసి పరారైయ్యారు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వటంతో డిఎస్పీ కేశప్ప, రెండవ పట్టణ సిఐ మురళీకృష్ణలు, సిబ్బందితో సంఘటనా స్థలంకు చేరుకుని పరిశీలించారు. మృతదేహంను శవపరీక్షల నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. రుక్సానాకు 18 నెలల కుమార్తె వుంది. విషయం తెలుసుకున్న కుటుంబసభ్యులు సంఘటనా స్థలంకు చేరుకుని బోరున విలపించారు. ఖాదీర్ అహ్మద్ కు ఇద్దరుభార్యలువున్నారు. మొదటి భార్య రుక్సానావుండగా అమెకు పిల్లలు పుట్టలేదన్న కారణంతో కొంతకాలం క్రితం పట్టణంలోని అవంతి థియోటర్ వద్ద నివాసం వున్న అయేషాను రెండో వివాహం చేసుకున్నాడు. అనంతరం మొదటి భార్య రుక్సానా ఓ పాపకు జన్మనివ్వటం జరిగింది. అప్పటి నుంచి ఖాదీర్‌అహ్మద్, ఆయేషాల మధ్య మనస్పర్థలు మొదలైయ్యాయి.ఈ కారణంలో ఆయేషా పుట్టింటికి వెళ్లింది. భార్య, రుక్సానాలపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. తమపైకక్ష కట్టిన అయేషా కుటుంబసభ్యులే హత్యచేశారంటూ ఖాదీర్‌అహ్మద్ ఆరోపించాడు. సంఘటనా స్థలంలో పడివున్న ద్విచక్రవాహనంను, కత్తిని స్వాధీనం చేసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ట్రాక్టర్ బోల్తా.. యువకుడు దుర్మరణం

**తంబళ్లపల్లె, ఆగస్టు 3, ప్రభాతవార్త:**



టమోటా క్రరలు లోడు దించి తిరుగు ప్రయాణంలో ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా పడి ఓ యువకుడు దుర్మరణం చెందిన విషాదకర సంఘటన తంబళ్లపల్లె మండలంలో వెలుగు చూసింది. మండలంలోని రెడ్డికోటకు చెందిన రెడ్డప్ప కుమా రుడు వినోద్‌కుమార్(22) తమ సొంత ట్రాక్టరుతో గుర్రంకొండ నుంచి టమోటా క్రరలు లోడు చేసుకొని ముదివేడు పంచా యతీ దాదంవారిపల్లెకు సమీపంలోని గిరినాధునిపల్లెలో తమ బంధువులకు టమోటా క్రరలు అప్పగించి బుధవారం రాత్రి 11 గంటల ప్రాంతంలో రెడ్డికోటకు తిరుగు ప్రయాణమయ్యాడు. మండలంలోని కుక్కరాజుపల్లి సమీపంలోని కుమ్మరపల్లి మదనపాలెం వద్ద ప్రమాదవశాత్తు ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా పడింది. ట్రాక్టర్ ఇంజిన్‌తో పాటు ట్రాలీ వినోద్ కుమార్‌పై పడడంతో అక్కడి కక్కడే మృతి చెందాడు. వినోద్‌కుమార్ ఎంత సేప టికి ఇంటికి రాకపోవడం, ఫోన్ చేసినా సమాధానం లేకపోవడంతో అనుమానం వచ్చి కుటుంబ సభ్యులు రెడ్డికోట నుంచి వెతుకుతూ సంఘటనా స్థలానికి చేరుకొని కన్నీరు మున్నీరుగా విలపించారు. వినోద్‌కుమార్‌కు రెండు మాసాల కిందటే కర్ణాటక రాష్ట్రంలోని గౌనిపల్లెకు చెందిన వనజాక్షితో వివాహమైంది. కుటుంబ సభ్యులు సంఘటనా స్థలంలో బోరున విలపించారు. విషయం తెలుసుకున్న ఎస్సై లోకేష్‌రెడ్డి ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు.

# సీమ జలాశయాలను విస్మరించిన తెదేపా

– ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా, మేయర్ సురేష్‌బాబు

**కడప కార్పొరేషన్, ఆగస్టు 3, ప్రభాతవార్త:**



రాయలసీమ ప్రాంతంలోని జలాశయాలను మాజీ సీఎం చంద్రబాబు పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా, కడప మేయర్ సురేష్‌బాబు విమర్శించారు. వైఎస్ఆర్ జలయజ్ఞం ద్వారా యుద్ధ ప్రాతిపదికన ప్రాజెక్టులు చేపట్టారని గుర్తు చేశారని పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను ఆనాడు చంద్రబాబునాయుడు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. గురువారం కడపలో మంత్రి కార్యాలయంలో విలేకరులతో వారు మాట్లాడారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌ను 11వేల క్యూసెక్కుల నుంచి 44 వేల క్యూసెక్కుల సామర్థ్యానికి పెంచిన ఘనత అప్పటి సీఎం వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డిదే అని కీర్తించారు. ఆనాడు పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌ను చంద్రబాబునాయుడు, టీడీపీ ఎమ్మెల్యేలు అడ్డుకునే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేశారని కొనియాడారు. అన్ని జలాశయాల్లో నీటిని నిల్వ ఉంచినట్లు తెలిపారు. పొలాలకు నీరు అందించి రైతులను ఆదుకున్నారని తెలిపారు. ప్రాజెక్టులను విస్మరించిన చంద్రబాబునాయుడు ప్రాజెక్టుల సందర్శన యాత్రల పేరుతో కడప జిల్లా పర్యటనకు రావడం సిగ్గుచేటన్నారు. తెలుగుదేశాన్ని ప్రజలు ఏమాత్రం నమ్మరన్నారు. వైఎస్ఆర్ కుటుంబంపై టీడీపీ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. మాజీ మంత్రి వైఎస్.వివేకానందరెడ్డి మృతి సమయంలో అధికారంలో ఉన్నది టీడీపీ ప్రభుత్వమే అని గుర్తు చేశారు. చంద్రబాబునాయుడు ఆనాడు విచారణ సక్రమంగా చేపట్టలేదని దుయ్యబట్టారు. బీటెక్ రవి, ఆదినారాయణరెడ్డిలను ఆనాడు ఎందుకు విచారించలేదని ప్రశ్నించారు. జనసేన అధినేత పవన్‌కల్యాణ్, చంద్రబాబు దత్తపుత్రుడుగా మారి టీడీపీ పల్లకి మోస్తున్నారని మరో పక్క బీజేపీతో జత కట్టారని ఎద్దేవా చేశారు. ఇతర పార్టీలతో టీడీపీ పొత్తుకు ప్రయత్నిస్తోందన్నారు. వచ్చే ఎన్నికల్లో వైకాపా ఒంటరిగానే పోటీ చేస్తుందని వెల్లడించారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు సుబ్బారెడ్డి, షఫీ, నాగయ్య, డా.శివానాయక్, సుబ్బారెడ్డి, రాజవేఖర్‌రెడ్డి, అర్జున్, రామ్మోహన్‌రెడ్డి, సుభాన్ బాషా, అహ్మద్, సీహెచ్ వినోద్‌కుమార్, రహీం, రామలక్ష్మారెడ్డి పాల్గొన్నారు.